విజేత
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
## తెలంగాణ

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్ జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ మంగళవారం 25, నవంబర్ 2024 హైదరాబాద్ పేజీ:16 వెల రూ.6/-



భక్తులతో శైవ క్షేత్రాలు కిటకిట

# శివోహంతో మారుమోగుతున్న ఆలయాలు

అక్షర విజేత,హైదరాబాద్

హిందువులు ఎంతో పవిత్రంగా భావించే కార్తీక మాసం అన్ని మాసాలతో పోలిస్తే కార్తీక మాసం చాలా పవిత్రమైంది. పూజలు, వ్రతాలు, ఉపవాసాలు, వనభోజనాలతో నెలంతా భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోతారు. తెల్లవారుజామునే కార్తీక స్నానమాచరించి.. కార్తీక దీపం వెలిగిస్తారు. కాగా నవంబర్ 2వ తేదీన ప్రారంభమైన కార్తీక మాసం నేటి సోమవారంతో ముగుస్తుంది. చివరి సోమవారం కావడంతో ఎపి, తెలంగాణాలలోని అన్ని శివాలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ప్రముఖ శైవక్షేత్రాలన్నీ శివనామంతో మారుమోగుతున్నాయి. తెల్లవారుజాము నుంచే ఆలయాలకు భక్తులు పోటెత్తారు. భక్తులు గోదావరి, కృష్ణా నదుల్లో పుణ్యస్నానాలు చేసి కార్తీక దీపాలు వదిలారు. తెలుగు రాష్ట్రాల్లో తెల్లవారుజాము నుంచే భక్తులు శివాలయాలతో పాటు ప్రముఖ ఆలయాల్లో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

-మిగతా2లో



## కుటుంబ సభ్యుల కోసమే
# రేవంత్ పాలన

- మహబూబాబాద్ మహా ధర్నాలో కెటిఆర్
- ప్రజల కోసం పనిచేయని సీఎం
- బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపాటు
- మహబూబాబాద్ ధర్నాలో ప్రసంగం
- కొత్త నియంతకు బుద్ధిచెప్పేందుకు మానుకోట సిద్ధమైంది
- ఫార్మా విలేజ్ ఎవరి కోసం?
- లగచర్లకు సీఎం వెళ్లి ఉంటే ఉరికించి కొట్టేవారు.. అది రైతుల పవర్

అక్షర విజేత, మహబూబాబాద్

లగచర్లలో ఉండే బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతులు ఈ ముఖ్యమంత్రి మీద తిరగబడ్డారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. వారి భూములను తీసుకుంటామని చెబితే మా ఆడబిడ్డలు 9 నెలల పాటు ధర్నా చేసి నిరసన తెలిపారని అన్నారు. 9 నెలలుగా సొంత నియోజకవర్గంలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఈ ముఖ్యమంత్రికి సమయం లేదని విమర్శించారు. . గిరిజన, దళిత, పేద రైతులకు మద్దతుగా మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం నాడు నిర్వహించిన మహాధర్నాలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఈ ముఖ్యమంత్రికి ఎక్కే విమానం దిగే విమానం

-మిగతా2లో

# ఆ వంద కోట్ల వద్దు

- సీఎం రేవంత్ రెడ్డి
- నిరాకరిస్తూ లేఖ పంపామన్న రేవంత్?
- స్కిల్ వర్సిటీకి ఎన్నో ప్రైవేటు సంస్థలు సాయం చేస్తున్నాయి
- కేసులు మాఫీ, పైరవీల కోసం ఢిల్లీకి వెళ్లడం లేదు
- స్పీకర్ ఓం బిర్లా కూతరు పెళ్లికి వెళ్తున్నాం
- బీఆర్ఎస్ హయాంలోనే అదానీకి ప్రాజెక్టులు కట్టబెట్టారు
- విమర్శలు గుప్పించిన సీఎం రేవంత్ రెడ్డి



అక్షర విజేత,హైదరాబాద్

తెలంగాణలో నూతనంగా ఏర్పాటు చేయనున్న స్కిల్స్ యూనివర్సిటికీ అదానీ సంస్థలు సీసీఎస్ కింద ఇచ్చిన 100 కోట్ల విరాళం తీసుకోవడం లేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు అదానీ సంస్థలకు లేఖ రాసినట్టు చెప్పారు. జూబ్లిహిల్స్‌లోని సీఎం నివాసంలో సోమవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. స్కిల్ వర్సిటీకి అన్ని సంస్థలు విరాళాలు ఇచ్చాయని, అలాగే అదానీ సంస్థ కూడా ఇచ్చిందని రేవంత్? చెప్పారు.

వివరాలు 2లో..

## ప్రాంతీయ పార్టీలతోనే
# బిసిలకు న్యాయం

- జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత.
- బిజెపి కులగణనకు వ్యతిరేకి
- ఒక నెలలో బిసి కుల గణన సాధ్యమా
- బిసి డెడికేటెడ్ కమిషన్ బుసాని తో నివేదిక ఇచ్చిన ఎమ్మెల్సీ కవిత
- కామారెడ్డి డిక్లరేషన్ కాంగ్రెస్ అమలు చేయాల్సిందే



అక్షర విజేత,హైదరాబాద్

రాజ్యాంగం ప్రకారం బీసీలకు హక్కులు కల్పించలేదని, ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి వచ్చాక బీసీలకు న్యాయం జరిగిందని తెలిపారు జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత. బీసీలకు రాజకీయంగా, ఆర్థికంగా ప్రాంతీయ పార్టీలతోనే జరిగిందన్నారు. బీసీ సంఘాలు, యునైటెడ్ ఫులే ఫ్రంట్, తెలంగాణ జాగృతి నాయకులతో కలిసి కవిత డెడికేటెడ్ కమిషన్ బుసాని వెంకటేశ్వరరావుకు 35 పేజీల 'బీసీల సమగ్ర అధ్యయన నివేదిక'

-మిగతా2లో

# 100 కోట్లు సరే..
## 12,400 కోట్ల ఒప్పందాల మాటేమిటో చెప్పండి



వివరాలు 2లో..

## కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు..
# పాన్ 2.0కి గ్రీన్‌సిగ్నల్ !

అక్షర విజేత,హైదరాబాద్

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన సోమవారం కేంద్ర కేబినెట్ సమావేశమైంది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు, పథకాలను ఆమోదించింది. ఇందులో వ్యవసాయం, ఆవిష్కరణలు, విద్య, ఇంధన వరులు, ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ తదితర రంగాలకు సంబంధించిన నిర్ణయాలున్నాయి. కేబినెట్ నిర్ణయాలను కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్ మీడియా సమావేశంలోవివరించారు.



-మిగతా2లో

# ఆ వంద కోట్ల వద్దు

**అదానీ వ్యవహారంతో తెలంగాణకు సంబంధం లేదు..**

అదానీ నుంచి తెలంగాణ ప్రభుత్వం నిధులు సేకరించినట్లు ప్రచారం జరుగుతోందని, ఇది అవాస్తవమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. చట్టబద్ధంగా నిర్వహించే టెండర్లలో అందరికీ సమాన అవకాశాలు ఉన్నాయని స్పష్టం చేశారు. అదానీ అంశంపై దేశవ్యాప్తంగా దుమారం రేగుతోందన్నారు. అయితే అదానీ వ్యవహారంతో తెలంగాణకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. తాము కేసులు మాఫీ, పైరవీల కోసం ఢిల్లీకి వెళ్లడం లేదని చెప్పారు. కాగా, స్పీకర్? ఓం బిర్లా కూతురు పెళ్లికి ఢిల్లీ వెళ్తున్నట్టు తెలిపారు. బీఆర్? ఎస్? పాలనలోనే అదానీకి అనేక ప్రాజెక్టులు కట్టబెట్టారని విమర్శలు చేశారు.

**నేను ఎన్నిసార్లయినా ఢిల్లీ వెళతా**

తాను ఎన్ని సార్లయినా ఢిల్లీ వెళతానని, కేసుల మాఫీ కోసం కాళ్లు పట్టుకోవడానికి వెళ్లడం లేదని సీఎం రేవంత్ అన్నారు. తమ ఢిల్లీ పర్యటనపై కొందరు అవాకులు, చివాకులు పేలుతున్నారని మండిపడ్డారు. కేంద్రం వద్ద ఎన్నో ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు. కేంద్రమంత్రులను, ప్రధాని మోదీని కలవడానికి వెళుతున్నామని చెప్పారు. ఈ రోజు లోక్‌సభ స్పీకర్ కుమార్తె పెళ్లి కార్యక్రమంలో పాల్గొనడానికి వెళుతున్నట్టు చెప్పారు. పెట్టుబడులపై బీఆర్‌ఎస్ విధానం ప్రకటించాలన్నారు. అదానీకి వంగివంగి నమస్కారాలు పెట్టింది మాజీ సీఎం కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. మీడియా సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సభ్యుల కోసమే రేవంత్ పాలన

అన్నట్లుగా 28 సార్లు ఢిల్లీకి పోయిండు.. కనీసం 28 పైసలు కూడా తేలేదని ఎద్దేవా చేశారు. సొంత నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి మీద ప్రజలు తిరగబడుతున్నారని తెలిపారు. మొన్న అధికారులు పోతే ప్రజలు నిరసన తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి పోయి ఉంటే ఉరికించి, ఉరికించి కొట్టేవారని అన్నారు. ఎందుకంటే ఢిల్లీలో రైతులు ఏడాది పాటు ఆందోళన చేసి మోదీ లాంటి వ్యక్తినే నల్ల చట్టాల నుంచి వెనక్కి తగ్గేలా చేశారని గుర్తుచేశారు. రైతుల పవర్ అంటే ఆ విధంగా ఉంటుందని.. అలాంటి పవర్ ఉన్న రైతులతో రేవంత్ రెడ్డి పెట్టుకున్నారని మండిపడ్డారు.ఫార్మా విలేజ్ ఎవరి కోసమని కేటీఆర్ ప్రశ్నించారు. తన అల్లుడి కోసం రేవంత్ రెడ్డి పేదవాళ్ల భూములను గుంజుకుంటున్నారని మండిపడ్డారు. ఈ ముఖ్యమంత్రి తన సొంత అల్లుడు, అదానీ, అన్న తమ్ముని కోసం తప్ప రాష్ట్ర ప్రజల కోసం పని చేయడం లేదని విమర్శించారు. మరో 10 రోజులైతే రేవంత్ రెడ్డి పాలనకు ఏడాది అవుతుందని గుర్తుచేశారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. 420 హామీలు ఇచ్చారా? ఒక్క హామీనైనా నెరవేర్చారా? అని ప్రశ్నించారు. ఇక్కడున్న డోర్నకల్, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఇదే మానుకోట 14 ఏళ్ల కిందట ఇదే మానుకోట తెలంగాణ ఉద్యమంలో ఓ కీలకమైన మలుపునకు కారణమైందని అన్నారు. మళ్లీ అదే మానుకోట ఇప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ భూములు గుంజుకుంటా ఏం చేసుకుంటారో చేసుకోండి అంటున్న కొత్త నియంతకు బుద్ధిచెప్పేందుకు సిద్ధమైందని తెలిపారుఅసలు ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్‌లోని లగచర్లలో ఏం జరిగిందో ప్రజలు తెలుసుకోవాలని అన్నారు.కేసీఆర్ ఉన్నప్పుడు రైతుబంధు, రైతు బీమా, 24 గంటలు కరెంట్ టైమ్ వస్తుండే అని కేటీఆర్ తెలిపారు. అదే రేవంత్ రెడ్డి వచ్చాక రైతుబంధు ఎగ్గొట్టిండని.. పింఛన్ పెంచలేదని.. బోనస్ బోగస్ అయ్యిందని తెలిపారు. ఆడబిడ్డలకు మహాలక్ష్మి స్కీం రాలేదని అన్నారు. . మహారాష్ట్రకు పోయి కూడా ఆడబిడ్డలను మోసం చేసే ప్రయత్నం చేస్తే అక్కడి ఆడబిడ్డలు బుద్ధి చెప్పారని తెలిపారు.తాను ఇక్కడకు వస్తుంటే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాళ్లతో కొడతామని అంటున్నారని కేటీఆర్ తెలిపారు. తాను డీజీపీ, ఎస్పీ గారిని అడుగుతున్నా.. రాళ్లతో కొడతామంటే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కేసులు మా మీద మాత్రమే పెడుతారా? కాంగ్రెస్ ఎమ్మెల్యేల మీద కేసులు ఉండవా? అని నిలదీశారు.తమ గిరిజన రైతుల కోసం కదులుతూ మానుకోటలో ధర్నా చేస్తామంటే లగచర్లలో జరిగిన సంఘటనకు మానుకోటలో ధర్నా ఎందుకు అని డీజీపీ ప్రశ్నించారని తెలిపారు. కొడంగల్ రైతుల కోసం ఒక్క మానుకోటలోనే కాదు రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఎక్కడెక్కడ దళితులు, బీసీలు, గిరిజనులు ఉన్నారో అక్కడ ధర్నా చేస్తామని స్పష్టం చేశారు. తాము కేసీఆర్ తయారు చేసిన దళమని, భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. మానుకోట రాళ్ల మహత్యం ఏందో తెలంగాణను అడ్డుకున్న వాళ్లందరికీ తెలుసని అన్నారు. మానుకోటలో 14 ఏళ్ల క్రితమే నిప్పు పుట్టి ఆ తర్వాత తెలంగాణ వచ్చింది అన్నారు. ఇవాళ మీరు పర్మిషన్ ఇవ్వకుంటే హైకోర్టుకు వెళ్లి పర్మిషన్ తెచ్చుకున్నామని అన్నారు. ఈ మహా ధర్నాకు వెయ్యి మంది అనుకుంటే 25 వేల మంది వచ్చారని అంటే ప్రభుత్వం మీద ఎంత కోపం, వ్యతిరేకత ఉందో ఈ మానుకోట మహాధర్నా చూస్తే అర్థమవుతోందని అన్నారు.ఈ ధర్నా కార్యక్రమంలో మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్ రావు, జగదీశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీలు తక్కలపల్లి రవీందర్రావు, మధుసూదన్ చారి, ఎమ్మెల్యేలు పళ్ళ రాజేశ్వర్ రెడ్డి కౌశిక్ రెడ్డి,ఎంపీ వద్దు రాజు రవిచంద్ర.మాజీ ఎమ్మెల్యేలు డి ఎస్ రెడ్యా నాయక్,బానోతు శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు..

# పాన్ 2.0కి గ్రీన్‌సిగ్నల్ !

పాన్‌కార్డు ఆధునీకరణకు ఆమోదం తెలుపుతూ పాన్ 2.0కి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దీనిద్వారా క్యూఆర్ కోడ్ ఆధారిత సేవలను దీనికి జోడించనుంది. అలాగే విద్యార్థుల కోసం ప్రత్యేకంగా "వన్ నేషన్ వన్ సబ్‌స్క్రిప్షన్" స్కీమ్‌ను ప్రారంభించాలని నిర్ణయించింది. తద్వారా ప్రపంచంలోని ప్రముఖ వర్సిటీల జర్నల్స్, పరిశోధనా పత్రాలను మన విద్యార్థులకు అందుబాటులోకి వస్తాయి.

స్వతంత్ర కేంద్ర ప్రాయోజిత పథకంగా "నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్"ను ప్రారంభించేందుకు కేంద్ర మంత్రివర్గంఆమోదం తెలిపింది. దీనికోసం మొత్తం రూ.2,481 కోట్ల ఆర్థిక వ్యయాన్ని హైలైట్ చేశారు. ఇందులో భారత ప్రభుత్వం రూ.1,584 కోట్లు, మిగిలిన రూ.897 కోట్లు రాష్ట్రాలు భరిస్తాయి. ఇక ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు 2.0కి క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇది రూ.2,750 కోట్ల బడ్జెట్‌తో మార్చి 31, 2028 వరకు కొనసాగుతుంది.అరుణాచల్ ప్రదేశ్‌లోని షియోమి జిల్లాలో 240 మెగావాట్ల హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ పెట్టుబడి ప్రతిపాదనకు కూడా క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రూ.1,939 కోట్ల వ్యయంతో 50 నెలల కాల వ్యవధితో ఈ ప్రాజెక్ట్ ఈశాన్య ప్రాంతంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. కనెక్టివిటీని మెరుగుపరచడానికి, రూ.7,927 కోట్లతో మూడు మల్టిట్రాకింగ్ రైల్వే ప్రాజెక్టులను క్యాబినెట్ మంజూరు చేసింది.

# 100 కోట్లు సరే..

## 12,400 కోట్ల ఒప్పందాల మాటేమిటో చెప్పండి

**అక్షర విజేత,హైదరాబాద్**

తెలంగాణలోని యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి అదానీ ప్రకటించిన రూ.100 కోట్ల విరాళాన్ని వాపస్ చేస్తూ సీఎం రేవంత్ నిర్ణయంపై హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ రూ.100 కోట్లు సరే.. దావోస్‌లో అదానీతో రూ.12,400 కోట్ల ఒప్పందాల మాటేమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. అదానీకి రాష్ట్రంలోని డిస్కంలను అప్పగించి వాటిని ప్రైవేటీకరించేందుకు మీరు చేస్తున్న కుట్రల మాటేమిటని ప్రశ్నించారు.కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలు అనుసరిస్తోందని హరీశ్ రావ్ అన్నారు. రాహుల్ గాంధీ అవినీతిపరుడని అంటున్న అదానికే.. గల్లీ కాంగ్రెస్ రెడ్ కార్పెట్ పరుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ వైపు రాహుల్ ఢిల్లీలో అదానీపై పోరాటం చేస్తుంటే ఇక్కడ రేవంత్ రెడ్డి దోస్తీ చేసి డీల్ కుదుర్చుకున్నారని అన్నారు. ఇప్పుడు అదానీ అవినీతి బయటకు రాగానే రేవంత్ మాట మారుస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదానీతో ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# శివోహంతో మారుమోగుతున్న ఆలయాలు

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ శివాలయం శ్రీశైలంలో భక్తుల రద్దీ నెలకొంది. పాతాళగంగలో భక్తులు భక్తిశ్రద్ధలతో కార్తీక స్నానాలు చేస్తున్నారు. తెల్లవారుజాము నుంచే భక్తులు క్యూలైన్లలో నిలబడి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా అధికారులు స్వామివారి స్పర్శ దర్శనాన్ని రద్దు చేశారు. భక్తులందరికీ స్వామివారి అలంకార దర్శనం కల్పిస్తున్నారు. ద్రాక్షారామం, కుమారారామం, క్షీరారామం, భీమారామం, అమరారామం వంటి పంచారామ ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. త్రిపురాంతకం, భైరవకోన, శ్రీకాళహస్తి, కపిలతీర్థం తదితర పుణ్యక్షేత్రాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. శివ నామస్మరణతో ఆలయాలు మారుమోగుతున్నాయి.

**పశ్చిమగోదావరి..**

పంచారామ క్షేత్రం పాలకొల్లులోని క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడుతోంది. సోమవారం తెల్లవారుజాము నుంచి స్వామి వారి మూలవిరాట్‌కు అభిషేకాలు జరుగుతున్నాయి. భక్తులు దీపోత్సవాలు చేస్తున్నారు. కార్తీకమాసం ఆఖరి సోమవారం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి విచ్చేస్తున్నారు.

విశాఖపట్నం..

కార్తీక మాసం చివరి నాల్గవ సోమవారం సందర్భంగా నగరంలోని శివాలయాలు భక్తులతో కళకళలాడుతున్నాయి. వేకువజామునుంచే శివాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరుగుతున్నాయి. సింహాచలం కొండపై స్వయంభుగా వెలసిన త్రిపురాంతక స్వామివారిని భక్తులు దర్శించుకుంటున్నారు. మహిళలు ఆలయాల ముందు కార్తీక దీపాలు వెలిగించి.. ప్రత్యేక పూజలు చేస్తున్నారు.

నంద్యాలలో..

కార్తీకమాసం చివరి సోమవారం కావడంతో శ్రీశైలం మల్లన్న ఆలయానికి భక్తులు పోటెత్తారు. తెల్లవారుజామునుంచే భక్తజనం పాతాళగంగలో పుణ్యస్నానాలను ఆచరిస్తున్నారు. గంగాధర మండపం వద్ద, మాడవీధులలో పలుచోట్ల కార్తీక దీపాలను వెలిగించి భక్తులు మొక్కలు తీర్చుకుంటున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా భక్తులందరికీ శ్రీస్వామివారి అలంకార దర్శనానికి మాత్రమే అధికారులు అనుమతి ఇస్తున్నారు. శ్రీస్వామి అమ్మవారి దర్శనానికి సుమారు 6 గంటల సమయం పడుతోంది.

ద్రాక్షారామం

కార్తీక మాసం నల్గవ సోమవారం కావడంతో శ్రీ భీమేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. తెల్లవారు జామునుంచి సప్తగోదావరిలో నదిలో పుణ్య స్నాన మాచరించి భక్తులు శ్రీ అమ్మ వారిని శ్రీ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

పిఠాపురం పాదగయా క్షేత్రం

కార్తీక మాసంతో దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న పిఠాపురం పాదగయా క్షేత్రం భక్తులతో కిటకిటలాడుతోంది. కార్తీక మాసం నల్గొవ సోమవారం తెల్లవారుజాము నుంచే పాదగయ పుష్కరిణిలో భక్తులు పుణ్య స్నానమాచరించి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. రాజరాజేశ్వరి సమేత ఉమా కుక్కుటేశ్వర స్వామి వారికి, పురుహూతిక అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కుంకుమ పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

**తెలంగాణాలో..**తెలంగాణలోని ప్రముఖ ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. పుణ్యస్నానాల కోసం వచ్చిన భక్తులతో కృష్ణా, గోదావరి తీరాల్లో సందడి నెలకొంది. ప్రముఖ ఆలయాలకు భక్తులు భారీగా తరలివస్తుండటంతో రద్దీ నెలకొంది. రుద్రాభిషేకాలు, మహా రుద్రాభిషేకాలు, బిల్వార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. కార్తిక దీపాలు వెలిగించి ఆ ముక్కంటి కృపాకటాక్షాలు తమపై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నారు.

రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. స్వామి వారికి గోపూజ, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం ఆలయ అర్చకులు నిర్వహించారు. కార్తిక మాసం చివరి సోమవారం కావండతో రెండుసార్లు సత్యనారాయణ వ్రతం నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. భక్తుల రద్దీ దృష్ట్యా గర్భాలయంలో ఆర్జిత, అన్నపూజ సేవలను రద్దు చేశారు. తెల్లవారుజామునుండే క్యూలైన్లో భక్తులు బారులు తీరారు. దీంతో ఆది దంపతుల దర్శనానికి ఐదు గంటల సమయం పడుతున్నది.

ఉమ్మడి నల్లగొండ జిల్లాల్లోని శివాలయాల్లో భక్తుల సందడి నెలకొంది. యాదగిరి గుట్టకు భక్తులు పోటెత్తారు. వాడపల్లిలోని మీనాక్షి అగస్తేశ్వర ఆలయంతో పాటు పిల్లలమర్రి, మేళ్లచెరువు శివాలయాలకు భక్తులు పోటెత్తారు. భద్రాచలంలోని గోదావరి తీరంలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి కార్తిక దీపాలను నదిలో వదులుతున్నారు. సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు.

ఖమ్మం జిల్లా ఏన్కూర్‌లో శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. బీఆర్‌పురం శివాలయం, నాచారంలోని శ్రీ వీరభద్ర స్వామి ఆలయాల్లో అభిషేకాలు చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వర క్షేత్రంలో భక్తుల సందడి నెలకొన్నది. త్రివేణి సంగమ గోదావరి నదిలో భక్తుల పుణ్యస్నానాలు ఆచరించి.. ఆ గోదారమ్మకు ప్రత్యేక పూజలు చేస్తున్నారు.

శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో స్వామి వారికి మారేడు దళాలు సమర్పించి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఉసిరిచెట్టు వద్ద దీపాలు వెలిగించి ప్రదక్షణలు చేస్తున్నారు. హైదరాబాద్‌లోని శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు కార్తీక దీపాలు వెలిగించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామి తదితర ఆలయాల్లో కార్తీక సోమవారం రద్దీ కొనసాగుతోంది. భక్తులు నదిలో స్నానాలు ఆచరించి కార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేస్తున్నారు.

# ప్రాంతీయ పార్టీలతోనే బిసిలకు న్యాయం

అందజేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ.. బీజేపీ కులగణనకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో చెప్పిందని, బీజేపీ డీఎన్‌ఏలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు వ్యతిరేకంగా ఉందని విమర్శించారు. అదేవిధంగా బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, బీసీలకు హామీ ఇచ్చిన విధంగా కాంగ్రెస్ పార్టీ.. కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

కులగణనకు చట్టబద్దత ఉందా..

కులగణనకు చట్టబద్దత ఉందోలేదో రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. కులగణకు బీజేపీ వ్యతిరేకమని విమర్శించారు. కులగణన చేపట్టబోమని బీజేపీ సుప్రీంకోర్టుకు అఫిడవిట్ ఇచ్చిందని గుర్తు చేశారు. బీజేపీ ద్వంద వైఖరిని బీసీలు ఖండించాలన్నారు. కేసీఆర్ నాయకత్వంలోని గత ప్రభుత్వం బీసీలకు ఎంతో న్యాయం చేసిందన్నారు.

ఒక నెలలోనే నివేదిక ఎలా..

11 నెలల పాటు బీసీ డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేయలేదని, నెల రోజుల్లో డెడికేటెడ్ కమిషన్ రిపోర్ట్ ఎలా ఇస్తుందని ప్రశ్నించారు. కులగణన కోర్టుల్లో నిలబడుతుందా లేదా అనేది ప్రభుత్వం చెప్పాలన్నారు కవిత. బీసీల అనుమానాలను కాంగ్రెస్ ప్రభుత్వం నివృత్తి చేయాలని సూచించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో అనేక చోట్ల ఇంటికి కుల గణన స్టిక్కర్లు అంటించలేదని తెలిపారు. డెడికేటెడ్ కమీషన్ ఇండిపెండెంట్‌గా పని చేయాలన్నారు. కమిషన్ రిపోర్ట్ రాజకీయ రిజర్వేషన్లకు పరిమితం కాకూడదని, ఇతర బీసీ అంశాలపై నివేదిక ఇవ్వాలన్నారు. మహిళా రిజర్వేషన్ల కోసం పోరాటం చేసినట్లు బీసీల కోసం పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# ఘనంగా కార్తీక మాసం వేడుకలు

**ప్రధాన ద్వారం ప్రారంభం**

**సోమవారం శివునికి ప్రీత్ కరమైన రోజుగా భావిస్తూ ప్రత్యేక పూజలు**

**పద్మశాలీలు నిత్యం పూజలు కుటుంబ సమేతంగా నిర్వహణ**



**అక్షరవిజేత,దేవరకొండ**

స్థానిక దేవరకొండ లో భక్త మార్కండేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం శ్రీ మహాగణపతి పూజ,శ్రీ దుర్గా మాత అమ్మవారి ప్రధాన ద్వారం ప్రారంభ పూజలు శ్రీ భవాని మృత్యుంయేశ్వర స్వామి వారికి లఘున్యాస రుద్రాభిషేకం మహా మంగళహారతి,శ్రీ దుర్గా మాత అమ్మవారికి పూజలు అనంతరం శ్రీ భవాని మృత్యుంజయేశ్వర స్వామి వారి శ్రీ రుద్ర సహిత శ్రీ సూక్త హెూమం,మధ్యాహ్నం అన్నదానం పూజా కార్యక్రమంలు పూజారి శ్రీ మద్దెలి మల్లికార్జున స్వామి రవి స్వామి నిర్వహించబడినది ఇట్టి పూజా కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్త మహాశయులు, పూజా దంపతులు, కుల బాంధవులు, కమిటీ సభ్యులు, ట్రస్ట్ కమిటీ సభ్యులు, బంధుమిత్రులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామివార్ల కృపకు పాత్రులైనారు.

# ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఆన్‌కాల్ డాక్టర్లే

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని అన్నీ ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఆన్ కాల్ డాక్టర్లే రాజ్యం ఏలుతున్నారు. జిల్లా కేంద్రంలో గవర్నమెంట్ మెడికల్ కాలేజి అనుబంధ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఉన్నప్పటికీ పేదలు అయినా, పెద్దలు అయిన ప్రైవేట్ ఆసుపత్రులకే పరుగులు తీస్తున్నారు. సర్కారి వైద్యంపై నమ్మకం లేక కాస్లీ వైద్యానికి మొగ్గు చూపుతున్నారు. అలా అని నిజామాబాద్ జిల్లా కేంద్రంలో కుప్పలు తెప్పలుగా స్పెషాలిటీ వైద్యులు, సర్జన్ లు ఉన్నారంటే పప్పులో కాలేసినట్లే. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఇప్పుడంతా ఆన్ కాల్ డాక్టర్ల వైద్యమే కొనసాగుతుంది. అన్ కాల్ డాక్టర్ తెలుసా అయితే మికు ఖచ్చితంగా ఆన్ కాల్ స్టాప్ గురించి తెలిసుండాలి. తెలియదా అయితే మీరు నిజామాబాద్ రావాల్సిందే. ఇక్కడ కోవిడ్ కాలంలో వైధ్యులు లేకున్న కోన్ని ఆసుపత్రులు వైధ్యులు ఉన్నట్టు చూపిస్తు వైధ్యం చెయ్యాల్సి వచ్చినప్పుడు ఆన్ కాల్ లో వైధ్యుడిని రప్పించి వైధ్యం చేస్తుంటారు ఇధి ఎక్కడైనా జరుగుతుంది. దానిని అన్ కాల్ డాక్టర్ అంటారు. ఎందుకంటే సిబ్బంది కోరత ఉండదు కాని క్యాలిఫై వైధ్యుడు దోరకలంటే అన్ని సమయాల్లో సాధ్యం కాదు. సూపర్ స్పెషాలిటీ, మల్టి స్పెషాలిటీ ఆసుపత్రులు అని బోర్డులు తగిలించుకోని పెద్ద పెద్ధ ఆసుపత్రులను నిర్వహించే మెనేజ్ మెంట్ సంస్థలు ఆన్ ,కాల్ ప్రాతిపాధికన సినియర్ రెసిడెంట్ వైధ్యులు,పిజీ విద్యార్థులు,ఇతర ఆసుపత్రులలో పనిచేసిన వారిని అద్దే ప్రాతిపాధికన (తగిన రూసుం) చెల్లించి వైధ్య సేవలకు వాడుకుంటారు. దానిని వైధ్య పరిభాషాలో అన్ కాల్ డాక్టర్ అంటారు.

**ఆన్ కాల్ డాక్టర్ వైద్య సేవల్లో మతలబు ఉంది**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో డజన్ల కొద్ది సూపర్



స్పెషాలిటీ, మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు ఉన్నాయి. ఆయా ఆసుపత్రుల్లో సూపర్ స్పెషాలిస్టు వైద్యులు మాత్రం లేరు. ఉన్న వారిలో చాలా మంది ప్రభుత్వ కళాశాలలు, పీజీ చదువుతున్న వారు కొందరైతే మిగిలిన వారు ఎస్ఆర్ లు ఉన్నారు. వారు తమ చదువు పూర్తయిన తర్వాత వెళ్లిపోయేందుకు గాను ఆసుపత్రులలో పార్ట్ టైంగా పని ఎక్కువ పని చేస్తున్న వారే ఉన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పని చేస్తున్న అసిస్టెంట్ , అసోసియేట్, సీనియర్ ప్రొఫెసర్ల దవఖానాలో వారందరినీ ఆన్ కాల్ డ్యూటీలో నియమించుకున్నారు. వారు ఫోన్ కు అందుబాటులో ఉండి వైద్య సేవలందించడం వారి ప్రత్యేక డ్యూటీ. అంటే నగరంలోని నాలుగైదు ఆసుపత్రులలో పని చేయడంతో వారు ఎప్పుడు ఎవరి దగ్గర ఉంటారనేది, ఎక్కడ వైద్య సేవలందిస్తారనేది ఎవరికి తెలియదు. దానితో ఆన్ కాల్ లో వారిని రప్పించుకుని వైద్య సేవలు అందించడం పరిపాటిగా మారింది.

- ◆ పేరుకే సూపర్ అండ్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్స్
- ◆ డ్యూటీ డాక్టర్లు లేని హాస్పిటల్స్ ఎన్నో
- ◆ ఆసుపత్రులలో అద్దె వైద్యులతో వైద్యం
- ◆ లక్షలు గుంజి ఆన్ కాల్ డాక్టర్లతో ట్రీట్ మెంట్

**. . . ఆన్ కాల్ వైద్యం చాలా కాస్లీ గురు**

నిజామాబాద్ నగరంలో ఉన్న ప్రైవేట్ ఆసుపత్రులలో డాక్టర్లు లేకున్నా వైద్య సేవలందిస్తున్నఆసుపత్రులకు కొదవ లేదు. వారు ఎంబీబీఎస్ చదవకున్నా ఆసుపత్రి నిర్వాహణ(మేనేజ్ మెంట్) బాధ్యతలు చూసుకుంటూ ఆసుపత్రులను నడుపుతున్నారు. మెడికల్ లా మాదిరిగానే ఒకరిద్దరు ఎంబీబీఎస్ వైద్యులను తమ రెగ్యులర్ డాక్టర్ గా పేర్కొంటూ లైసెన్స్ లు తీసుకుని వారు లేకుండానే ఆసుపత్రిని నడిపిస్తున్నారు. నిజామాబాద్ నగరంలోని ఖలీల్ వాడి, ద్వారక్ నగర్, ప్రగతినగర్, సరస్వతినగర్, బోధన్ రోడ్డు, ఖిల్లా రోడ్డులోని ఆసుపత్రులలో ఆన్ కాల్ డాక్టర్లే కనిపిస్తారు. ఎందుకంటే ఆసుపత్రి బోర్డులపై ఉన్న డాక్టర్లకు, వైద్య సేవలందించే డాక్టర్లకు పొలిక ఉండదు. కేవలం ఆర్ఎంపీ, పీఎంపీల ద్వారా వచ్చే రిఫర్ కేసులకు వైద్యం చేస్తూ లక్షలు గుంజుతున్నారు. సీరియస్ కేసులను తీసుకుని కాలాతీతం అయిన తర్వాత తమతో వైద్యం సాధ్యం కాదని చేతులెత్తేస్తున్నారు. చివరి గడియల్లో హైదరాబాద్ కు తీసుకెల్లినా క్రిటికల్ కేర్ కేసులను వదిలించుకోవడం నిత్యతంతుగా మారింది. వైద్య ఆరోగ్య శాఖ చేస్తున్న తనిఖీలు ఉత్తిత్తి తనిఖీలే అని చెప్పాలి. ఆసుపత్రులలో రెగ్యులర్ వైద్యు లేకుండా ఆన్ కాల్ పై వైద్యం జరుగుతున్న ఎలాంటి చర్యలు తీసుకోకపోవడానికి వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తున్న వారికి కూడా ప్రైవేట్ ఆసుపత్రులలో ఉండడమే అక్కడ కూడా ఆన్ కాల్ వైద్యులు పని చేస్తుండడమే కారణం.

# భారత రాజ్యాంగ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

## - జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి




అక్షరవిజేత,మానకొండూర్:

మహనీయులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగం రూపొందించి దేశ ప్రజలకు అంకితమించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నేటి రాజ్యాంగ దినోత్సవాన్ని మండల కేంద్రంలోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో ఘనంగా నిర్వహిస్తున్నామని దీనికిగాను మండలంలోని సీనియర్ అంబేద్కర్ లిస్టులు మేధావులు అంబేద్కర్ సఘాల గ్రామ శాఖ అధ్యక్షులు సంఘ నాయకులు ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి ఓ ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వచ్చిందని మన దేశానికి లిఖితపూర్వక రాజ్యాంగం రాయాలని డాక్టర్ రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చినప్పటికీ ఎవరూ ముందుకు రాలేదని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ముందుకు వచ్చారని భారత రాజ్యాంగ రచన సంఘం చైర్మన్ గా 1947 ఆగస్టు 29న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నియమించబడ్డారని అన్నారు భారతదేశంలో ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించాలని ప్రపంచ దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు భారత రాజ్యాంగాన్ని రాసి ఈ దేశానికి అంద జేశారని దాంతో మనము సామ్యవాద సార్వభౌమాధికార గణతంత్ర రాజ్యాన్ని మనం నిర్మించుకున్నామన్నారు దీంతో 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని దాన్ని పురస్కరించుకొని భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు అంతే కాకుండా ఒక కొన్ని రోజులుగా రాష్ట్రంలో జాతీయ జెండా వేడుకల్లో కొంతమంది డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టడం లేదని అన్నారు ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగం గురించి తెలుసుకొని ప్రజల్లో చైతన్యం చేయుటకు ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు ప్రతి ఇంటికి రాజ్యాంగం పీఠికను ప్రభుత్వం అందజేయాలని గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటం ఏర్పాటు తప్పనిసరి చేస్తూ ఆదేశాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# డిసెంబర్ 9 తర్వాత రైతు భరోసా ఇస్తాం

## మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

అక్షరవిజేత,కరీంనగర్:

రైతు భరోసా పై మంత్రుల సబ్ కమిటీ నివేదిక సమర్పిస్తుందని డిసెంబర్ 9న రైతు భరోసా పై చర్చించి త్వరలో ఇస్తారని ఇందులో ఎలాంటి అపోహాలు అవసరంలేదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలిపారు.

సోమవారం హుజరాబాద్ లో నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ హాజరయ్యారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో రైతులకు సంక్షేమ కార్యక్రమాలు కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే చేసిందని కాళేశ్వరంలో చుక్క నీరు వాడకుండా అత్యధిక పంటలు తీశామని అన్నారు రైతులకు కొనుగోలు కేంద్రాలను ముందుగానే ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేశామని అన్నారు బిల్లర్లతో మిలాకతులు అయి బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని బధనం చేయాలని చూసారని ప్రభుత్వం నిటారుగా నిలబడి మిల్లర్లపై ఒత్తిడి తెస్తేనే రైతులకు ఈరోజు న్యాయం జరిగిందని మంత్రి అన్నారు

ఇప్పటికీ మిల్లర్లు ప్రభుత్వానికి 20వేల కోట్ల బకాయిలు ఉన్నారని అన్నారు ప్రజా ప్రభుత్వం రైతులకు సన్న రకం వడ్లకు బోనస్ ఇస్తున్నామని బోనస్ రాకపోతే డబుల్ పెనాల్టీతో రైతులకు చెల్లిస్తామని అన్నారు గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ నాలుగు విడతలుగా చేశారని నేడు మేము ఒకే విడతలో చేశామని అన్నారు సాంకేతిక సమస్య వల్ల కొందరికి రుణమాఫీ ఆగిపోయిందని నేటికీ రెండు లక్షలకు పైగా బకాయిలు ఉన్నవారికి సైతం కాఫీ చేస్తున్నామని అన్నారు రైతు భరోసా విషయంలో ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని రైతు భరోసా తప్పక ఇస్తామని అన్నారు రైతు బంధు గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారులకు గుట్టలకు పట్టా ఉన్నవారు సేద్యం చేయకుండా రైతు బంధు పొందారని ఈ విషయంపై సబ్ కమిటీ వేశామని నివేదిక రాగానే డిసెంబర్ 9న చర్చ పెట్టి తొందరలోనే రైతు భరోసా ఇస్తామని మంత్రి అన్నారు

గతంలో టీఆర్ఎస్ నాయకులు బీఆర్ఎస్ గా ఏర్పడి మహారాష్ట్రలో ఎన్నికల్లో పోటీ చేస్తామని ఆర్భాటాలు పలికి ఈరోజు ఒక్క సీటు కూడా పోటీ చేయకుండా ఫామ్ హౌస్ లో పడుకున్నారని అన్నారు ఇలాంటివారు కాంగ్రెస్ పార్టీ ఓడిపోతే సంబరాలు చేసుకుంటున్నారని మీ సంతోషం కాంగ్రెస్ ఓడిపోయినందుకా..బిజెపి గెలిచినందుకా..తెలపాలని మంత్రి అన్నారు మీరు బిజెపి పార్టీకి బి టీమ్ కాదా అని ప్రశ్నించారు ఆడవాళ్లకు ఉచిత బస్సు పెడితే వాళ్లు ఉల్లిపాయల పొట్టు తీసుకోవడానికి వెళ్తున్నారని వారిని అవమానించారని అన్నారు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ 500 కే ఉచిత గ్యాస్ పథకం ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు ప్రజా ప్రభుత్వం హామీ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేస్తామని ప్రస్తుతం నియోజకవర్గానికి 3500 ఇండ్లు త్వరలోనే రేషన్ కార్డులు ఇస్తున్నామని అన్నారు కుటుంబ సర్వేలో వివరాలు నమోదు అయ్యాక ఇప్పుడున్న పథకాలు కాకుండా కొత్త పథకాలు వస్తాయని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు ఈ సందర్భంగా నూతన పాలకవర్గానికి మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# ప్రజావాణికి 113 దరఖాస్తులు

- ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. సోమవారం కల్లెక్టరేట్ సమావేశం హాలు నందు జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) లింగ్యా నాయక్, అదనపు కలెక్టర్ (స్థానిక సమస్థలు )సుదీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహరతి లతో కలిసి స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం (113) దరఖాస్తులు రాగా, ఇతర సమస్యలకు సంబంధించిన్న ధరఖాస్తులు వచ్చాయని, స్వీకరించిన వాటిలో కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ వాసు చంద్ర , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పట్టింపు లేని ప్రత్యేక అధికారుల పాలన

## శివార్ వెంకటాపూర్ గ్రామంలో కంపు కొడుతున్న డ్రైనేజీ అవస్థలు పడుతున్న కాలనీవాసులు



అక్షర విజేత గజ్వేల్:

తెలంగాణ రాష్ట్రంలో సర్పంచుల పదవి కాలం ముగియగానే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారుల పాలనకొనసాగిస్తుంది. పట్టింపు లేని ప్రత్యేక అధికారుల పాలనతో గ్రామాల్లో మురికి కాలువలు డ్రైనేజీ శుభ్రపరచక కంపు కొడుతున్నాయి. అనటానికిమర్కూక్ మండలంలోని శివార్ వేంకటాపూర్ గ్రామంలో మురికి కాలువల డ్రైనేజీ పరిస్థితి అధ్వానంగా తయారయింది. మురికి డ్రైనేజీ కాలువలు శుభ్రపరచక అపరిశుభ్రతతో కంపు కొడుతున్న మురికితో కాలనీ వాసులంతా అవస్థలు ఎదుర్కొంటున్నామని శివార్ వెంకటాపూర్ గ్రామ ప్రజలుఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురికి కాలువల శు భ్రత పట్ల గ్రామ కార్యదర్శి కి గ్రామ ప్రత్యేక అధికారికి తెలియజేసిన పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ ప్రజల అవస్థలు పట్టించుకునే అధికారులు లేరని ఆ గ్రామ ప్రజల్లో ఆవేద వ్యక్తం అవుతుంది ప్రత్యేక అధికారుల పాలన గ్రామ ప్రజలకు శాపంగా మారిందని గ్రామ శుభ్రత పట్ల ఏమాత్రం పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. అపరిశుభ్రతతో కంపు కొడుతున్న మురికి కాలువల పట్ల సంబంధిత ఉన్నత అధికారులు వెంటనే స్పందించి ప్రజలు అనారోగ్యనికి గురి కాకుండా చూడాలని ఆ గ్రామస్తులు ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు.

# లగచర్లను సందర్శించిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య





అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సోమవారం కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, జిల్లెల శంకర్, నీలాదేవి లతో కలిసి లగచర్ల, రోటిబండ తండాలో జరిగిన సంఘటనపై ప్రజల నుండి తగు సమాచారాన్ని సేకరించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ... జరిగిన సంఘటన దూరదృష్టకరమని, తమ సమస్యలు ఏమైనా ఉంటే అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని, అధికారుల పై తిరగబడడం సరిఅయిన విధానం కాదని అన్నారు. సంఘటన జరిగిన పరిణామాల అనంతరం జరుగుతున్న విషయాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. సంఘటనలో లేని వారిని కూడా పోలీసులు అరెస్టు చేస్తున్నారని ప్రజలు కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకురాగా... ఇట్టి విషయాన్ని జిల్లా కలెక్టర్, ఎస్పి దృష్టికి తీసుకు వెళ్తానని ఎవరు అధైర్య పడకూడదని ఆయన తెలిపారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ తమ హక్కుల కోసం పనిచేస్తుందని, మీ బాధలు, సమస్యలను కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తామని ఆయన తెలిపారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారమే ప్రభుత్వం భూ సేకరణ చేపడుతుందని, బలవంతంగా భూసేకరణకు పూనుకోదని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా లగచర్ల, రోటిబడ్డ తాండ, పోలేపల్లి, హకీంపేట్ లలో భూ సేకరణ వివరాలను రెవెన్యూ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. చైర్మన్ తో పాటు ఎస్సి వెల్ఫేర్ అధికారి మల్లేశం, సంబంధిత అధికారులు ఉన్నారు..



అనంతరం వికారాబాద్ జిల్లా అనంతగిరి హరిత రిసార్ట్ కు చేరుకున్న ఎస్సి ఎస్ టి కమిషన్ చైర్మన్ కు జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు.

తదనంతరం మీడియా తో మాట్లాడారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మ్యాకల కనకయ్య ముదిరాజ్



**అక్షర విజేత గజ్వేల్:**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో గత వారం రోజుల క్రితం నరిగే సత్తయ్య అనారోగ్యం కారణంగా మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మార్కుక్ మండల్ బి సి సెల్ అధ్యక్షుడు సిద్ధిపేట జిల్లా ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. వారితో పాటు నరిగే కరుణాకర్, నరిగే కనకయ్య, నరిగే మల్లేశం, మహేష్,ఉన్నారు.

## పజావాణికి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి



**అక్షర విజేత సిద్దిపేట**

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్ అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతు ప్రజావాణి కార్యక్రమం పై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుంది. ఎంతో నమ్మకం తో జిల్లా నలుమూలల నుంచి తమ సమస్యలను విన్నవించుకోని పరిష్కారానికి ప్రజావాణి కి వస్తారని అంతే నమ్మకంగా అర్జిదారుల సమస్యలను వెంటనే పరిష్కరించినచో వారికి న్యాయం చేసిన వాళ్లం అవుతామని జిల్లా అధికారులకు సూచించారు. ప్రజావాణి లో భూ సంబందిత, రెండు పడక గదుల ఇళ్ల, ఆసరా పింఛన్లు ఇతర మొత్తం కలపి 62 దరఖాస్తులు స్వీకరించారు.ఇట్టి కార్యక్రమం లో డిఆర్ఓ నాగ రాజమ్మ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు



## ఇప్పనపల్లి శంకరమ్మ జ్ఞాపకార్థం చొప్పదండి మున్సిపాలిటీకి వైకుంఠ రథం అందజేత




**అక్షరవిజేత,చొప్పదండి:**

చొప్పదండి మున్సిపల్ కార్యాలయంలో గుర్రం నీరజ, చైర్పర్సన్ మున్సిపల్ కమిషనర్ నాగరాజు ల ఆధ్వర్యములో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సమక్షములో ఇప్పనపల్లి చారిటేబుల్ ఫౌండేషన్, చొప్పదండి సౌజన్యంతో కీ?శే? ఇప్పనపల్లి శంకరమ్మ జ్ఞాపకార్థము చొప్పదండి మున్సిపల్ కార్యాలయమునకు వైకుంఠరథం ను అందజేశారు.ఇట్టి కార్యక్రమములో వైస్ చైర్పర్సన్ ఇప్పనల్లి విజయలక్ష్మి , వార్డు కౌన్సిలర్లు 1వ వార్డు కొట్టె ఆశోక్ తహశీల్దార్ నవీన్ కుమార్, చొప్పదండి సబ్ ఇన్స్పెక్టర్ జి. అనూష, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, మున్సిపల్ మేనేజర్ డి.ప్రశాంత్ కుమార్, నాయకులు ఇప్పనపల్లి సాంబయ్య, గుర్రం భూంరెడ్డి, దండె క్రిష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి పట్టణ అధ్యక్షులు నిజానపురం చందుమున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు విద్యార్థులకు అభయ యాప్ గురించి అవగాహన



**అక్షర విజేత సిద్దిపేట**

సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్కుమార్ మాట్లాడుతూ అభయ యాప్ ను విద్యార్థినీ విద్యార్థులు మహిళలు ఆటోలో ప్రయాణించే ప్రయాగ్నీకులు ఉపయోగించుకోవాలని సూచించారు.ఆటోలో ప్రయాణించే ప్రయాణికులకు చేయవలసిన భద్రతా గురించి చేయవలసిన చర్యలు ప్రయాణికులు ఆటోలో ప్రయాణిస్తున్న సమయంలో అసురక్షితంగా భావించే ఏదైనా పరిస్థితిని సంఘటనలను ఎదుర్కొన్నపుడు ఆటోకి ముద్రించిన "క్యూ అర్ కోడ్"ను స్కాన్ చేయాలని స్కాన్ చేయగానే వెంటనే డ్రైవర్ ఫోటో,వివరాలతో పాటుగా వాహనంకి సంబంధించిన వివరాలు వస్తాయి.స్కాన్ చేసిన వ్యక్తి ఫోన్ నెంబర్ యాప్ లో ఎంట్రీ చేసి ట్రేస్ ద లొకేషన్ అని ఎంట్రీ చేయగానే వాటితో పాటుగా ఎమర్జెన్సీ కాల్, ఎమర్జెన్సీ కంప్లైంట్ ఆప్షన్స్ రావడం జరుగుతుందన్నారు.ఎమర్జెన్సీ కాల్ లేదా టెక్స్ట్ రూపంలో స్పందించినప్పుడు ప్రయాణికులు ప్రయాణిస్తున్న ప్యాసింజర్ వాహనం యొక్క లైవ్ లొకేషన్ సిద్దిపేట పోలీస్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ కి వెళ్తుంది, ఆటోలో ఎక్కినప్పటినుండి దిగేంతవరకు కమాండ్ కంట్రోల్ రూమ్ అధికారులు సిబ్బంది ద్వారా మానిటర్ చేయడం జరుగుతుంది. ఏదైనా సంఘటన జరిగే అవకాశం ఉంటే కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా సమీపంలో పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించగానే ఆ పోలీసులు అక్కడికి వెళ్లి తగు రక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మహిళలు పిల్లలు ప్యాసింజర్లు ఆటో ఎక్కే ముందు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసుకోవాలి ఆటో డ్రైవర్ వివరాలు నెంబర్ తో యుక్తంగా వస్తాయి ఆటోలో ఏదైనా విలువైన వస్తువులు మరిచిపోతే వెంటనే ఆటోను ట్రేస్ అవుట్ చేసి అప్పగించడానికి వీలుంటుంది.గతంలో ఆటో డ్రైవర్ ఏదైనా పోలీస్ కేసులో ఇన్వాల్వ్మెంట్ అయి ఉంటే క్యూఆర్ కోడ్ స్కాన్ చేయగానే థిస్ ఆటో నాట్ సేఫ్, అనే రెడ్ సిగ్నల్ వస్తుంది ఇది ప్రయాణికులకు సేఫ్ జర్నీ చేయడానికి చాలా ఉపయోగపడుతుంది.ఆటో డ్రైవర్లు ఏదైనా నేరాలకు పాల్పడిన చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన సిసి కెమెరాల ద్వారా కూడా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు.ఆటోలో ప్రయాణిస్తున్నప్పుడు డ్రైవర్ ప్రయాణికులతో అసభ్యకరంగా ప్రవర్తించిన,ర్యాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్,హిట్ అండ్ రన్ చేసిన ఈ అప్ ద్వారా కంప్లైంట్ చేయవచ్చు.అదేవిదంగా ప్రయాణికులు వారు ప్రయాణిస్తున్న వాహనం కి రేటింగ్ కూడా ఇవ్వవచ్చు అన్నారు.



## సిద్దిపేట పురపాలక సంఘం కార్యాలయంలో సాధారణ సమావేశం






**అక్షర విజేత సిద్దిపేట**

సోమవారం రోజు సిద్దిపేట పురపాలక సంఘం కార్యాలయంలో చైర్ పర్సన్ కడవేర్గు మంజుల రాజనర్సు అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించటం జరిగింది. ఇట్టి సమావేశంలో వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు,కమిషనర్ అశ్రిత్ కుమార్ మరియు కౌన్సిల్ సభ్యులు %డ% కో ఆప్షన్ సభ్యులు,మున్సిపల్ శాఖలోని అన్ని విభాగాల ఉన్నతాధికారులు మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఏజెండాలో మొత్తం 15 అంశాలను పొందుపరచగా ఆమోదించటం జరిగింది. పలు సమస్యలను కౌన్సిల్ సభ్యులు చైర్ పర్సన్ దృష్టికి తీసుకురాగా పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. సానిటరీ ఇన్స్పెక్టర్ గా సిద్దిపేటలో విధులు నిర్వహిస్తున్న కే.సతీష్ కుమార్ కి కమిషనర్ గా పదోన్నతి వచ్చిన సందర్భంగా పాలకవర్గం అభినందనలు తెలుపుతూ శాలువాతో సన్మానించడం జరిగింది.



## సర్వేలో నమోదు కాని వారు పురపాలక సంఘ కార్యాలయములో నమోదు చేసుకోగలరు

**అక్షరవిజేత,చొప్పదండి:**




చొప్పదండి పట్టణ పరిధిలో తెలంగాణ ప్రభుత్వము ప్రతిష్టాత్మకముగా ప్రవేశపెట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) లో ఇంటింటికి వారి యొక్క కుటుంబ సభ్యుల వారిగా స్టిక్కర్లు అంటించి సర్వే కార్యక్రమము చేపట్టబడినది. ఇందులో భాగంగా ఎవరైన వారి యొక్క ఇంటికి స్టిక్కర్ అంటించలేదని లేదా వారి కుటుంబ సర్వే వివరములు నమోదు చేయని యెడల వారి యొక్క కుటుంబ వివరములతో అనగా ఆధార్కార్డులు, రేషన్కార్డు, మొబైల్ నెంబర్లు, విద్యార్హతలు, వృత్తి, ఉద్యోగం, వ్యవసాయం, భూమి పట్టాదారు పాస్పుస్తకములు, రాజకీయం, స్థిర, చరాస్తుల వివరములు, పశుసంపద, ఋణాలు తదితర వివరములు అందించి మున్సిపల్ కార్యాలయములో సూపర్వైజర్లు ప్రశాంత్ కుమార్9603653569, రాజేశం ఎంఏఈ అంజయ్య జూనియర్ అసిస్టెంట్ సుధాకర్ జూనియర్ అసిస్టెంట్ లను సంప్రదించి కుటుంబ సర్వే నమోదు చేయించుకోవాలని పట్టణ ప్రజలను మున్సిపల్ కమిషనర్ నాగరాజు కోరారు

# ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాం



- పార్టీ కోసం కష్టపడి పని చేసే వారికి ప్రాధాన్యత ఉంటుంది
- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**అక్షరవిజేత,చొప్పదండి:**

చొప్పదండి నియోజకవర్గం లోని గంగాధర మధురానగర్ మాజీ సర్పంచ్ వేముల లావణ్య- అంజి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాడెం మల్లారెడ్డి, గంగాధర వేణు, తూము రవి ఎమ్మెల్యే సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారుకరీంనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూకార్యకర్తల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందికాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు.పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపునిస్తాము. అని అన్నారు చొప్పదండి నియోజకవర్గం లోని ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను కంటికి రెప్పల కాపాడుకుంటాం.చొప్పదండి నియోజకవర్గం లో పార్టీ లోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి అని ఉపదేశించారు కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమలరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, గంగాధర సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్,జాగిరపు శ్రీనివాసరెడ్డి,అట్లా శేఖర్ రెడ్డి,తోట సంధ్య, పడితపల్లి కిషన్, కోల ప్రభాకర్,నాయకులు దాతు అంజి, పెంచాల చందు, పెరుక గవాస్కర్, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో 11 మందికి రూ.12,000/- వేల జరిమానా

**అక్షర విజేత సిద్దిపేట**

సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్ధిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 11 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సోమవారం రోజు సిద్ధిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు,న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 11 మందికి ? 12,000/-వేల రూపాయల జరిమాన విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహానాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహానాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక పండుగలు

**నియోజకవర్గం ఆలయాల అభివృద్ధికి సహకారం అందజేస్తాం**

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి**



**అక్షరవిజేత,చొప్పదండి:**

చొప్పదండి నియోజకవర్గం లోనిగంగాధరఉప్పరమల్యాలలో నూతనంగా నిర్మించిన పోచమ్మ ( శీతల దేవి) ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి శాలవాలతో సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామస్తుల ను ఉద్దేశించి మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలకు పండుగలు ప్రతీకగా నిలుస్తాయి అని అన్నారు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది అని చొప్పదండి నియోజకవర్గం లోని ఆలయాల అభివృద్ధికి సహకారం అందజేస్తామని తెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రజలు పాడి పంటలతో సుఖసంతోషాలతో జీవించాలని పోచమ్మ తల్లికి పూజలు జరిపారు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటాం అని అన్నారు ఈ కార్యక్రమం లో గంగాధర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, గంగాధర మార్కెట్ వైస్ చైర్మన్ తోట కరుణా కర్, గంగాధర్ సింగ్ వైస్ చైర్మన్ వేముల భాస్కర్,రుద్ర మల్లేషం, పెంచాల చందు,కాంగ్రెస్ పార్టీ బ్లాక్ ,కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట సంధ్యా, దోర్నాల శ్రీనివాసరెడ్డి, వోడ్నల యగ్నేష్, అట్లా శేఖర్ రెడ్డి, జాగిరపు శ్రీనివాస్ రెడ్డి,మేర్జ కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అదనపు గదులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



- పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం పెద్దపీట
- కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం చారకొండ లో బంజారా నృత్యం చేసిన విద్యార్థినిలు



**అక్షరవిజేత,చారకొండ:**

అచ్చంపేట నియోజకవర్గం చారకొండమండల కేంద్రంలో సోమవారం కస్తూర్బా గాంధీ బాలికలవిద్యాలయం అదనం గదుల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ విచ్చేసి అదనపు గదుల నిర్మాణం కొరకై శంకుస్థాపన చేయడం జరిగింది.అనంతరం సమావేశంలో టెన్త్ క్లాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య సంక్షేమం కొరకై అధిక నిధులు కేటాయిస్తూ పాఠశాలల బలోపేతం కొరకు పెద్దపీట వేస్తుంది.విద్యార్థుల లక్ష్యంగా విద్యార్థులకు కావలసినటువంటి అన్ని రకాల వసతులు కలిపిస్తూ,గత కొద్ది రోజుల క్రితమేరాష్ట్రవ్యాప్తంగాఉన్నటువంటివిద్యార్థుల కు డైట్ మెస్ చార్జీలు పెంచడం జరిగింది. అవునా విద్యార్థులు అందరూ కూడా కష్టపడి చదువుతూ ప్రతి ఒక్కరు ఉన్నత లక్షలకు చేరుకోవాలని,కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఎటువంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బలరాం గౌడ్,సింగల్ విండో చైర్మన్ గురువయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ సర్పంచ్ విజేందర్ గౌడ్,మండల ప్రజా ప్రతినిధులు,అధికారులు తాసిల్దార్ సునీత,ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్,ఎం పీ ఓ వెంకట్,ప్రిన్సిపాల్ మంజుల, కేజీబీవీ,పాఠశాలఉపాధ్యాయులు, అధికారులు సిబ్బంది స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మృతి చెందిన యువకుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**అక్షర విజేత, మోర్తాడ్ :**

బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని సుంకేట్ గ్రామానికి చెందిన జంగింటి నరేష్ అనే యువకుడు గత కొద్ది రోజుల క్రితం మృతి చెందారు. తోటి మిత్రుడు కావడం వల్ల స్నేహశీలి భావం కలిగిన నిరుపేద కుటుంబం కావడంతో తోటి మిత్రులైన అదే గ్రామానికి చెందిన ఆదర్శ యూత్, బెస్ట్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు కలిసి మృతి చెందిన నరేష్ కుటుంబ సభ్యులకు ఆదర్శయూత్, బెస్ట్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, మాజీ ఎంపీటీసీ ఓడ్డేమ్ ప్రసాద్ కుమార్, శ్రీరాములు, రామకృష్ణ, పిట్ల మోహన్, ఓడ్డపల్లి నవీన్ కలిసి 30వేల 500 రూపాయలు తమ వంతు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆదర్శ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, బెస్ట్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు మాట్లాడుతూ మృతి చెందిన కుటుంబానికి పలు స్వచ్ఛంద సంస్థలు, దాతలు, సమాజ సేవ చేసే యువజన సంఘాలు తమ వంతు ఆర్థిక సాయం అందించి ఆదుకుంటే ఆదర్శ ప్రాయులైతారని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ యూత్, బెస్ట్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న జూపల్లి భాస్కరరావు



- జూపల్లి పాఠశాలలలోకళావేదిక,వాటర్ ప్లాంట్ ప్రారంభం



**అక్షరవిజేత,చారకొండ:**

జూపల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో కళావేదిక, ప్రాథమిక పాఠశాలలో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన జూపల్లి సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు.సోమవారం భాస్కరరావు జూపల్లిలో తన తండ్రి రంగారావు జ్ఞాపకార్థం పాఠశాలలలో మంచినీటి శుద్ధి కేంద్రం,కళావేదిక ఏర్పాటుచేసి ప్రారంభించారు. అనంతరం ఉపాధ్యాయ,విద్యార్థులతో మాట్లాడుతూ నేను ఈ జూపల్లి గ్రామంలో పుట్టి పెరిగి ఇదే పాఠశాలలో చదివినానని గుర్తు చేశారు.ఒక జూపల్లి గ్రామానికి కాదు మండలంలోని గ్రామాలలో సేవ చేయడానికి ముందుంటానని,ఈ పాఠశాలలో ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే సమస్యలను తీరుస్తాననిఅన్నారు.విద్యార్థులతో పాఠశాలచదువుగురించిఅడిగితెలుసుకున్నారు, విద్యార్థులు చాలా చాకచక్యంగా ఇంగ్లీషులో చదువుతున్నారని,ఉపాధ్యాయుల కృషితో విద్యార్థులు ప్రతిభ కనబరిచారని ఉపాధ్యాయులు విద్యార్థులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కమలాకర్ రావు,ఎర్రవల్లి మాజీ సర్పంచ్ సాయికుమార్,ఎండి సిరాజ్, రాములుయాదవ్,ప్రశాంత్, బాలరాజ్,సలీం,మహేష్, యుగంధర్, మల్లేష్,కొండల్,జంగయ్య, ఎంఈఓ ఝాన్సీ,జెడ్పిహెచ్ఎస్ హెచ్ఎం అమరేందర్,పిఎస్ హెచ్ఎంఅంజయ్య,వివిధపాఠశాలఉపాధ్యాయులు,గ్రామయువకులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈడబ్ల్యూఎస్ జీవో 29ను వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రద్దు చేయాలి

**అక్షర విజేత, మోర్తాడ్ :**



భారతదేశంలో నాలుగు శాతం లేని అగ్రవర్ణాలకు 10శాతం రిజర్వేషన్ లను కేంద్ర ప్రభుత్వం కల్పించి ఈడబ్ల్యూఎస్ అమలు చేసి, తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే జీవో 29ను, అమలు చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓబీసీలకు, డీఎస్సీ ఉపాధ్యాయ ఉద్యోగ బర్తిలో అన్యాయం చేశారని మోర్తాడ్ మండల దళిత సంక్షేమ సంఘం నాయకులు అన్నారు. దళిత సంక్షేమ సంఘం నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఈడబ్ల్యూఎస్ ను తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన జీవో 29ను వెంటనే రద్దు చేయాలని, పాత పద్ధతిలోనే రిజర్వేషన్లు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, అగ్రవర్ణాలకే మద్దతుగా జీవో29 అమలు చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓబీసీలకు అన్యాయం చేశారని వారు ఆరోపించారు. దీంతో డిఎస్సీ లో ఎంతో మంది అట్టడుగు వారికి అన్యాయం జరిగిందని వారు విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో 29 ను రద్దు చేయకుంటే, బిఆర్ఎస్ కు పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లూరి రాజారాం, జాంబవ చమక్, మామిడి గంగాధర్, పెయింటర్ రవి, సంజయ్ దంతే, బద్ది ప్రణీత్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీలో ఆడవారి ఉచిత ప్రయాణం..దివ్యాంగుల పాలిట శాపం

**చీరలు కట్టుకొని బస్సు ఎక్కి వినూత్న నిరసన తెలిపిన దివ్యాంగులు**

**అక్షర విజేత వర్ధన్నపేట**

:ఆర్టీసీలో ఆడవారి ఉచిత ప్రయాణం అవిటితనంతో బాధపడే వికలాంగుల పాలిట శాపంగా మారిందని, వికలాంగులకు కేటాయించిన సీట్లలోను మహిళలే కూర్చొని ఆధిపత్యం చెలాయిస్తూ తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం వర్దన్నపేట మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో చీరెలు కట్టుకొని బస్సు ఎక్కి ఆధార్ చూపించి దివ్యాంగులు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ ఆర్టీసీలో తమకున్న ఒక సీటుతోపాటు అదనంగా మరో రెండు సీట్లు కేటాయించి వికలాంగుల సీట్లలో కూర్చొని ఆధిపత్యం చేసే సకలంగులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఆర్టీసీలో ఆడవారి ఉచిత ప్రయాణం వల్ల తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే గుర్తించి తమకున్న ఒక సీటుతోపాటు అదనంగా మరో రెండు సీట్లు కేటాయించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీల్లో భాగంగా మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం శుభ పరిణామమే అయినా అది వికలాంగుల పాలిట శాపంగా మారి వికలాంగులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని వాపోయారు.ఆర్టీసీ బస్సు అంటేనే వికలాంగులు భయపడేలా మహిళలు ప్రవర్తిస్తున్నారని అన్నారు.ఈ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టి సారించి ఆర్టీసీలో వికలాంగులకు ఉన్న ప్రస్తుత సీటుతోపాటు అదనంగా మరో రెండు సీట్లు కేటాయించి,వెంటనే ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం




వరంగల్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ షరీఫ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు,రాష్ట్ర మహిళా నాయకురాలు గుడిపల్లి సుమతి,వర్ధన్నపేట మండల అధ్యక్షులు జెట్టబోయిన శ్రీనివాస్, రాయపర్తి మండల అధ్యక్షులు ఇస్లావత్ బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు టెస్కాబ్ చైర్మన్ మార్నేని పరామర్శ



**అక్షర విజేత అయినవోలు**

అనారోగ్యం కారణంగా మృతి చెందిన మృతుల కుటుంబాలను తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవిందర్ రావు పరామర్శించారు. ఐనవోలు మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ కాటబోయిన వెంకటయ్య,అదే గ్రామానికి చెందిన గాదె ఎల్లయ్య అనారోగ్యంతో సోమవారం తెల్లవారుజామున మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవిందర్ రావు మృతుల స్వగృహానికి చేరుకొని పార్థివ దేహాలను సందర్శించి భౌతిక కాయాలపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం బాధిత కుటుంబాలను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.ఆయన వెంట మాజీ సర్పంచ్ జన్ను కుమారస్వామి,ఐనవోలు దేవస్థానం కమిటీ మాజీ చైర్మన్ మునిగాల సమ్మయ్య, నాయకులు డబ్బా శ్రీనివాస్,బొల్లెపల్లి పరమేశ్వర్,కొత్తూరి మధుకర్, తదితరులు ఉన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డాటా ఎంట్రీని వేగవంతం చేయాలి



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డాటా ఎంట్రీని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ అధికారులకు సూచించారు. సోమవారం మున్సిపల్, ఎంపీడీవో కార్యాలయంలో డాటా ఎంట్రీ ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ గావించారు. డాటా ఎంట్రీకి సంబంధించి ఆపరేటర్లను అధికంగా నియమించుకొని డాటా ఎంట్రీని వేగవంతం చేయాలని ఆయన సూచించారు. డాటా ఎంట్రీ గాను అదనంగా కలెక్టరేట్ నుండి కంప్యూటర్లను పొందాలని కలెక్టర్ తెలిపారు. డాటా ఎంట్రీ ప్రక్రియ ఒకే గదిలో నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ కు కలెక్టర్ సూచించారు.ముందుగా వికారాబాద్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి డార్మెంటరీ, వంటగది, బోజన శాలలో విద్యార్థినిలకు వడ్డించే భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు.



## కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వం

- రైతు భరోసాపై దిగులు పడొద్దు
- త్వరలోనే అందజేస్తాం
- మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్
- తాడికల్ పీఏసిఎస్ కేంద్రం పరిశీలన



**అక్షరవిజేత,మానకొండూర్:**

రైతు భరోసా గురించి దిగులు చెందాల్సిన అవసరం లేదని త్వరలోనే అందిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ స్పష్టం చేశారు రూ 2 లక్షల లోపు రుణమాఫీ కానీ వారికి కూడా త్వరలోనే వారికి కూడా రుణమాఫీ జరుగుతుందని అన్నారు సోమవారం ఆయన హుజురాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వెళ్తూ మధ్యలో కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని తాడికల్ పీఏసిఎస్ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి అక్కడి రైతులతో ముచ్చటించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పంట బోనస్ జమ అవుతుందా? ధాన్యంలో కోతలు పెడుతున్నారా? అంటూ రైతులను అడిగి తెలుసుకున్నారు కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వమని రైతుకు ఏ కష్టం రాకుండా చూసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

# లింగ వివక్షత లేని సమాజాన్ని నిర్మించాలి




**మహిళల హక్కులు కల్పించడానికి సమిష్టిగా కృషి చేయాలి**
**సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు అనిశెట్టి రజిత**




**అక్షర విజేత వర్ధన్నపేట**

:మహిళ హక్కులను కల్పించడానికి సమిష్టి కృషి అవసరమని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు,రచయిత్రి, సామజిక వేత్త అనిశెట్టి రజిత అన్నారు.సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన మహిళ లపై హింస వ్యతిరేక దినం వైట్ రిబ్బన్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ కుటుంబం నుండి ఆడ,మగ తేడా లేకుండా సమాన పరిస్థితి కల్పించాలని అన్నారు. మహిళలపై,ఆడ పిల్లల పైన జరుగుతున్న హింస, వేధింపులు,అత్యాచారాలు ప్రధాన సమస్య లని, మహిళల భద్రత మన అందరి భాధ్యత అని అన్నారు.లింగ ఆధారిత హింస కుటుంబాలలో, సమాజంలో,పనిచేసే చోట ఎక్కువ కనిపిస్తుంది అని,ఎన్నో అవరోధాలు ఎదుర్కొని మహిళలు అత్యున్నత స్థాయిలను అందుకుంటున్నారని అన్నారు.మహిళల హక్కులు నిర్వీర్యం కాకుండా చూడాలని, ప్రాధమిక హక్కులు కూడా కోల్పోతున్నారని అన్నారు.మహిళల హక్కులు కల్పించడానికి సమాజంలోని వ్యక్తులు,వ్యవస్థలు సమిష్టి కృషి,సమనవ్వయం అవసరం అని అన్నారు.సర్వోదయ సంస్థ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ మాట్లాడుతూ మహిళ హక్కులను కల్పించడమే మహిళా సంక్షేమమం అని,మౌనాన్ని వీడి గళం ఎత్తి,ఏకమైనప్పుడే సమానత్వం సాధిస్తామని అన్నారు.సమాన హక్కులు,భాగస్వామ్యంతో స్త్రీ,పురుష సమానత్వం వస్తుందని అన్నారు.కార్యక్రమంలో డాక్టర్ రామలక్ష్మి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మహిళలో స్ఫూర్తిని ఇచ్చే విధంగా,వారి హక్కులను కాపాడేందుకు,హింసను నిర్మూలించే విధంగా నవంబర్ 25ను జరుపుకుంటున్నామన్నారు. 1960లో మీరాబెల్ సిస్టర్స్ హత్య ఆధారంగా స్త్రీ హింస వ్యతిరేక దినం -వైట్ రిబ్బన్ డే గా జరుపుకుంటున్నామని అన్నారు.1999 డిసెంబర్ 17న ఐక్య రాజ్యసమితి మహిళా హింసా వ్యతిరేకత గురించి అవగాహన కల్పించాలని అధికారికంగా తీర్మానం చేయడం జరిగిందన్నారు. వర్ధన్నపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ డెబోరా మాట్లాడుతూ నవంబర్ 25నుండి డిసెంబర్ 10వరకు 16రోజులు మహిళా క్రియాశీలక చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని, ప్రత్యేకంగా మహిళ హక్కులు,సంక్షేమం కోసం పని చేయాలని హక్కులు కాపాడతామని,హింసని వ్యతిరేకిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ప్రాజెక్ట్ సూపర్వైజర్స్ లలిత,సువర్ణ,నీరజ, మాధవిలత,సర్వో దయ సిబ్బంది ఇందిర,ఫీల్డ్ ఆఫీసర్స్ రవీందర్,అక్తర్, వాణి,నరేష్,చేరాలు,తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప మహాపడి పూజ మహోత్సవంలో పాల్గొన్న అందెల





**అక్షర విజేత మహేశ్వరం**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండల్ లో మాజీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొప్పు భాష, పదునెట్టంబడి మహాపడి పూజ మహోత్సవంలో బిజెపి జాతీయ నాయకులు మురళీధర్ రావు,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్,తో కలిసి పాల్గొనరు. అనంతరం అయ్యప్పల ఆశీస్సులు తీసుకున్నారు. అయ్యప్ప స్వామికి వేదమంత్రాలతో మెట్ల పూజ, దీపారాధన, అయ్యప్ప స్వామి జోలపాటలతో ఆ ప్రాంతమంతా మారుమోగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి , మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి , కొత్తగూడెం మాజీ సర్పంచ్ సాధ మల్లారెడ్డి, శ్రీశైలం బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కార్యకర్తలకు వెంటనే వేతనాలు అందించాలి



- అంగన్వాడి కేంద్రంలో ఆయాలను నియమించాలి
- సుప్రీంకోర్టు తీర్పు మేరకు గ్రాటివీటి పెన్షన్ అందించాలి
- అద్దె చెల్లించేందుకు ఇబ్బందులు పడుతున్న అంగన్వాడివాడి కార్యకర్తలు
- పట్టించుకోని అధికారులు, ప్రభుత్వం

**అక్షర విజేత, మోర్తాడ్ :**

గత పాలనలో సైతం అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పలు ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది. దీంతో నూతన ప్రభుత్వం అధికారంలోకి వస్తే, తమ సమస్యలు పరిష్కారం అవుతాయని తమకు సక్రమంగా వేతనాలు అన్ని సౌకర్యాలు నూతన ప్రభుత్వం కల్పిస్తుందని సదుద్దేశంతో అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు, మహిళలు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా ప్రచారం చేసి కృషి చేశారు. కానీ నూతన ప్రభుత్వం అధికారంలోకి వస్తే తమ ఇబ్బందులు తొలిగిపోతాయని భావిస్తే, నూతన ప్రభుత్వంలోనూ ఇప్పటివరకు అంగన్వాడి కార్యకర్తలకు, ఆయాలకు 5 నెలల వేతనాలు అందించకపోవడంతో నానా ఇబ్బందులకు గురవుతున్నామని వారు వాపోతున్నారు. కొన్ని అంగన్వాడి కేంద్రాల్లో ఆయాలు లేక మరింత ఇబ్బందుల పాలవుతున్నామని అంగన్వాడీ కార్యకర్తలు వాపోతున్నారు. అంగన్వాడి కేంద్రాలకు గత ఎనిమిది నెలలుగా అంగన్వాడి అద్దె భవనాల యజమానులు ఇంటి అద్దె బిల్లుల కోసం తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అంగన్వాడి కార్యకర్తలు పేర్కొంటున్నారు. ఇంటి యజమానుల ఇబ్బందుల వల్ల కార్యకర్తలు మానసికంగా మనో వేదనకు గురవుతున్నారు. చిన్నారులకు అందించే పౌష్టికారం కోసం తెచ్చిన కూరగాయల బిల్లులు సైతం కిరాణా దుకాణం యజమానులు, కూరగాయలు విక్రయించిన యజమానులు డబ్బులు చెల్లించాలంటూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారు పేర్కొన్నారు. నూతన ప్రభుత్వంలోనూ కేంద్రాలకు సరపర చేసే బియ్యం సైతం కొలతల ప్రకారం ఇవ్వడం లేదని, రిజిస్టర్లు, రిపోర్టులు అందించడం లేదని, దీంతో అంగన్వాడి కార్యకర్తలే స్వయంగా అప్పు సప్పు చేసి, రిపోర్టులు, రిజిస్టర్లు జిరాక్సులు చేసి అందించడం జరుగుతుందన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించే ఈవెంట్లకు అధికారులు, ప్రభుత్వం డబ్బులు చెల్లించడం లేదని, దీంతో అంగన్వాడి కార్యకర్తలపై ప్రతి సంవత్సరం 2000 రూపాయల తమపై భారం పడుతుందని అంగన్వాడీ కార్యకర్తలు వాపోతున్నారు. గత నాలుగు సంవత్సరాలుగా అంగన్వాడి కేంద్రాలకు అందించే సోపు, పరికరాలు, సరిగా నాణ్యతతో కూడినవి లేవని వారు ఆరోపించారు. సరిదిద్దాల్సిన అధికారులు, ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. అంగన్వాడివాడి కేంద్రాలకు సరఫరా చేస్తే బియ్యం, సోపు, ఈతరాత్ర పలు వస్తువులు నాణ్యతతో కూడినవి అందించాలని వారు డిమాండ్ చేశారు. అంతేకాకుండా సుప్రీంకోర్టు తీర్పు మేరకు అంగన్వాడి కార్యకర్తలకు గ్రాటివీటి అందించాలన్నారు. నూతన కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా అంగన్వాడి కేంద్రాలలో అన్ని సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని వారు కోరారు. ఈ విషయమై జిల్లా సిఐటియు కార్యదర్శి నూర్జహాన్ ను, జిల్లా అంగన్వాడి కార్యకర్తల అధ్యక్షురాలు కైరి దేవగంగులను వివరణ కోరగా, ఈ సమస్య జిల్లా వ్యాప్తంగా ఉందని, నూతన ప్రభుత్వం స్పందించి సమస్యలు, ఇబ్బందులు తొలగించి, అంగన్వాడి కేంద్రాలకు కార్యకర్తలకు, న్యాయం చేస్తుందని ఆశతో ఉన్నామన్నారు. అంగన్వాడి కేంద్రాల సమస్యలను పరిష్కరించకపోతే మండల, జిల్లా, రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు.



# బాక్స క్రికెట్‌ను ప్రారంభించిన సబితా ఇంద్రారెడ్డి





**అక్షర విజేత మహేశ్వరం**

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల్ మీర్ పేట్ మునిసిపల్ కార్పోరేషన్ పరిధిలోని 04వ డివిజన్ పరిధిలోని జిల్లెలగూడ రాఘవేంద్ర నగర్ కాలనీ నందు నూతనంగా ఏర్పాటుచేసిన "బాక్స క్రికెట్" ను ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పట్లోల్ల సబితా ఇంద్రా రెడ్డి . ఈ కార్యక్రమంలో పాల్గొన్న మీర్ పేట్ మునిసిపల్ కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్లు అర్కల భూపాల్ రెడ్డి,మీర్ పేట్ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, కీసర గోవర్ధన్ రెడ్డి,స్థానిక కార్పొరేటర్ సిద్ధాల పద్మ అంజయ్య, కార్పొరేటర్లు సిద్దాల లావణ్య బీరప్ప, ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, బి.ఆర్.యస్ పార్టీ నాయకులు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, గోపి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## గుడు పల్లిలో సమగ్ర కుటుంబ సర్వే



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని గుడుపల్లి గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వే ముగింపు దశకు చేరుకున్నదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిగుర్లపల్లి బందయ్య అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, కుటుంబ సర్వేలో భాగంగా ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, భూమి పట్టా పాస్ పుస్తకం, కుటుంబ సభ్యుల వివరాలు, కులం, ఉపకులం, బ్యాంక్ అకౌంట్లు సంబంధిత వివరాలను సేకరిస్తున్నారని స్పష్టం చేశారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే చేయడం అభినందనీయమని కొనియాడారు. ఎన్యూమరేటర్లు కుటుంబ సభ్యుల వివరాలను మరీ మరీ అడిగి రాసుకుంటున్నారని వివరించారు. ప్రజలు ఎన్యూమారేటర్లకు పూర్తి సహకారం అందజేస్తున్నారని స్పష్టం చేశారు. సేకరించిన సర్వే వివరాలను ప్రభుత్వం గోప్యంగా ఉంచుతుందని చెప్పారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

**అక్షరవిజేత,మానకొండూర్:**

ఎల్ఎండీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం తిమ్మాపూర్ మండలానికి చెందిన 105 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులతోపాటు 20 మందికి కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. మండల అభివృద్ధి అధికారి విజయ్ కుమార్ ఉప తహసీల్దార్ కె లక్ష్మణ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మానవీయ కోణంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయాలను అందిస్తోందన్నారు నిరుపేద కుటుంబాలకు ఆ సాయం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు



గతంలో ఎన్నడూ లేని విధంగా లబ్ధిదారులకే నేరుగా చెక్కులు అందజేస్తున్నామని నియోజకవర్గంలో ఎక్కువ మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక సహాయం సత్వరం అందించే విధంగా కృషి చేస్తున్న మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు తాజాగా105 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ కింద 24.85 లక్షల రూపాయల ఆర్థిక సహాయ మొత్తాలను చెక్కుల రూపంలో అందించడం జరిగిందన్నారు ప్రభుత్వ పథకాలు సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా వృద్ధిలోకి రావాలని రమణారెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్ జిల్లా పార్టీ కార్యాలయ ఇంచార్జీ గోపు మల్లారెడ్డి పార్టీ నాయకులు బండారి రమేశ్ చింతల లక్ష్మారెడ్డి గవ్వ రాజేందర్ రెడ్డి మాచర్ల అంజయ్య పోలు రాము రమేశ్ రెడ్డిగాని రాజు గుంటి మల్లేశం రాములు యాదవ్ దివాకర్ ప్రభాకర్ ఆశిక్ పాషా బుడిగె సంపత్ వంగల కిషన్ రెడ్డి గొట్టిముక్కుల సంపత్ రెడ్డి కుమార్ కొత్తపల్లి రాయమల్లు గోదారి తిరుపతి పాల్గొన్నారు.

## బాల్ బ్యాడ్మింటన్ మహిళ జట్టుకు శిక్షణ ముగింపు కార్యక్రమం



**అక్షర విజేత, మోర్తాడ్ :**

జిల్లా బాల్ బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరం సోమవారం మోర్తాడ్, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ముగింపు కార్యక్రమం నిర్వహించారు. క్రిడాకారులకు దుస్తులను అందజేసారు. ఈ కార్యక్రమానికి విద్యాసాయి హై స్కూల్, కమ్మర్ పల్లి కరస్పాండెంట్ ఏనుగు గంగా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, క్రిడాకారులు జిల్లా, మండల స్థాయిలో రాణించాలని ఆయన కోరారు. ఈ నెల 8 నుండి 11 తేదీ వరకు హన్మకొండ జిల్లా జవహర్లాల్ నెహ్రూ స్టేడియం గ్రౌండ్స్ లో జరిగేన 70వ రాష్ట్రస్థాయి సీనియర్ మహిళా, పురుషుల బాల్ బ్యాట్మెంటన్ క్రీడా పోటీలకు ఎంపికైన, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జట్లు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల మోర్తాడ్ లో శిక్షణ శిబిరం కొనసాగింది. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ బాల్ బ్యాడ్మింటన్ సంఘ ప్రధాన కార్యదర్శి బి.శ్యామ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, ఉపాధ్యాయులు జి. రవి రాజ్, రవీందర్, అశోక్, మనోజ్ రెడ్డి సాయిరాం, శకుంతల, పద్మ, అనిత తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్-2024 కోసం క్రీడా సన్నాహక సమావేశం



**అక్షర విజేత, బాల్కొండ :**

బాల్కొండ మండల కేంద్రంలో సీఎం కప్-24 కోసం క్రీడా సనహాస సమావేశం ఎంపీడీవో ఆఫీస్ నందు మండల అభివృద్ధి అధికారి విజయ భాస్కర్ రెడ్డి, తహసీల్దార్ శ్రీధర్, మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్, మండల పంచాయతీ అధికారి గంగా మోహన్, బాల్కొండ పంచాయతీ కార్యనిర్వహణాధికారి రజినీకాంత్ రెడ్డి, మండల క్రీడల అభివృద్ధి అధికారి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ప్రత్యేక సమావేశ నిర్వహించారు. త్వరలో నిర్వహించబోయే టోర్నీ కోసం పల్లెల నుంచి ప్రపంచస్థాయి క్రీడా క్రీడల సన్నాహక సమావేశకారులను తయారు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణను స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రచిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 'గ్రామీణ యువ క్రీడా ప్రతిభను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో సీఎం కప్ నిర్వహిస్తున్నామన్నారు. మొత్తం రెండు అంచెల్లో(గ్రామీణ, మండల) పోటీలను నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 7,8 తేదీలలో గ్రామ స్థాయిలో డిసెంబర్ 10 నుంచి 12 వరకు మండల స్థాయిలో సీఎం కప్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ప్రతిభావంతులైన ఆటగాళ్లను గుర్తించి ప్రోత్సహించాలనే సంకల్పంతో నిర్వహిస్తున్న సీఎం కప్ పోటీల్లో భాగంగా ఆదివారం ఆయన సీఎం కప్ పోటీలకు సంబంధించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. మూడు రోజులపాటు జరిగే ఈ క్రీడోత్సవాల్లో వివిధ గ్రామాల నుండి క్రీడాకారులు హాజరుకానున్నట్లు వారు చెప్పారు. ప్రత్యేకించి శానిటేషన్, మెడికల్, కార్యక్రమాల నిర్వహణ కమిటీలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వీటితో పాటు క్రీడల నిర్వహణ, ఎంపికల కమిటీలో సంబంధిత క్రీడా, కోచ్‌లు, సీనియర్ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులను భాగస్వాములను చేసినట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు వారు పేర్కొన్నారు. క్రీడాకారులు సకాలంలో హాజరయ్యేలా సంబంధిత గ్రామ సెక్రటరీలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. కావున ప్రతి గ్రామ కార్యదర్శి తమ గ్రామస్థాయిలో క్రీడలను డిసెంబర్ 7, 8 తేదీలోపల నిర్వహించి సెలక్షన్ టీములను మండల టోర్నమెంట్ కు డిసెంబర్ 10, 2024 ఉదయం 10 గంటలకు మండల అభివృద్ధి అధికారి బాల్కొండ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలన్నారు. టీములను ఎంపిక చేసి మండల స్థాయికి పంపవలన్నారు. మహిళల విభాగం కబడ్డీ: యు/ 14 ఇయర్స్, యు/ 19 ఇయర్స్, యూత్ లెవెల్ వాలీబాల్: యు/14 ఇయర్స్, యు/19 ఇయర్స్, 19 ఇయర్స్ యూత్ లెవెల్ ఖో-ఖో: యు/14 ఇయర్స్, యు/19 ఇయర్స్, యూత్ లెవెల్ పురుషుల విభాగం కబడ్డీ: యు/14 ఇయర్స్, యు/19 ఇయర్స్, యూత్ లెవెల్ వాలీబాల్: యు/14 ఇయర్స్ యు/19 ఇయర్స్, యూత్ లెవెల్ ఖోఖో: యు/14 ఇయర్స్, యు/19 ఇయర్స్, యూత్ లెవెల్ నోట్: క్రీడాకారులు తప్పనిసరిగా ఆధార్ కార్డు తీసుకురావలెను. వివరాలకు 9618088086 ను సంప్రదించగలరు. పారదర్శకంగా జిల్లా జట్లను ఎంపిక చేయనున్నట్లు చెప్పారు.

## 20వ వార్డులో సిసి రోడ్డు నిర్మాణం

**5లక్షల ఎస్ డి ఎఫ్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి**

**త్వరలో మరో ఐదు లక్షల ఎస్ డి ఎఫ్ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణం**

**కౌన్సిలర్ జైదుపల్లి మురళి**

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**



వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 20వ వార్డులో గల రాజీవ్ నగర్ కాలనీలో అంతర్గత సిసి రోడ్లను నిర్మాణం పూర్తి చేశామని కౌన్సిలర్ జైదుపల్లి మురళి అన్నారు. గత 15రోజుల క్రితం వికారాబాద్ మునిసిపల్ పరిధిలోగల రాజీవ్ గృహ కల్పలో ఎమ్మెల్యే ఎస్డిఎఫ్ నిధులతో సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేశారు. ఐదు లక్షల ఎస్డిఎఫ్ నిధులతో 100 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి చేయనైనదని ఆయన స్పష్టం చేశారు. బ్లాక్ నంబర్ 59 నుండి 62 వరకు 100 మీటర్ల సిసి రోడ్డు నిర్మాణం పూర్తయిందని వివరించారు. నాలుగు బ్లాకుల మధ్య మూడు గల్లీలలో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టి పూర్తి చేశామని చెప్పారు.త్వరలో మరో ఐదు లక్షల ఏస్ డి ఎఫ్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నామని ధీమా వ్యక్తం చేశారు.

## గురుకుల పాఠశాలలను, వసతి గృహాలను పరిశీలించిన డాక్టర్లు



**అక్షర విజేత, బాల్కొండ :**

బాల్కొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ గురుకుల పాఠశాలలో, మైనార్టీ గురుకులను సోమవారం డాక్టర్ స్రవంతి మెడికల్ ఆఫీసర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కిసాన్ నగర్ ఆధ్వర్యములో బాల్కొండలోని కేజీబీవీ, బీసీ, మైనారిటి, ఎంజేపీ వసతి గృహాలను పరిశీలించారు. వంట గధులను, స్టోర్ రూములను పరిశీలించారు. వంట వారికి వ్యక్తి గత పరి శుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి మురళి, పర్యవేక్షకులు మెరామ్మ, మధుమతి ఆరోగ్య కార్యకర్తలు సుజాత, జమున, స్వరూప ఆశ కార్యకర్తలు గ్రేస్, రాధ పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన డీఈవో



**అక్షరవిజేత,మానకొండూర్:**

కరీంనగర్ జిల్లా మానకొండూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి సి హెచ్ వి ఎస్ జనార్దన్ రావు ఆకస్మికంగా సందర్శించారు పాఠశాల నిర్వహణలో ఉపాధ్యాయుల హాజరు విద్యార్థుల హాజరు ఎన్ఎంఎంఎస్ పరిక్ష విద్యార్థులు ప్రత్యేక తరగతుల నిర్వహణ పై ఆరా తీశారు డిఈఓ వెంట మండల విద్యాశాఖ అధికారి ఎం మధుసూదనాచారి ప్రధానోపాధ్యాయులు డి శ్రీనివాస్ ఉపాధ్యాయులు ఉన్నారు.

## బాల్కొండ ప్రభుత్వ పాఠశాలలో మోటివేషన్ క్లాస్



**అక్షర విజేత, బాల్కొండ :**

బాల్కొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో సోమవారం ఆర్మూర్ కు చెందిన ప్రముఖ మోటివేటర్ ఈరవత్రి మారుతి 10వ తరగతి విద్యార్థులకు మోటివేషన్ క్లాసు నిర్వహించారు. విద్యార్థులు ఇప్పుడున్న స్టేజి నుండి ఉన్నత విద్య వైపు, జీవితంలో ఎదుర్కోవాల్సిన సవాళ్లను, తమ కెరీర్ ను ఏ విధంగా మలుచుకోవాలో విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు బాధ్యతతో వ్యవహరించినప్పుడు ఉన్నత రంగంలో రాణించడం చాలా సులభమని ఆయన విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



## లినేషనల్ హ్యూమన్ రైట్స్ గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షునిగా పాలే మహేందర్

**నియామకం పత్రం అందజేసిన జాతీయ అధ్యక్షులు మంగళపెల్లి హుస్సేన్**



**అక్షర విజేత గజ్వేల్:**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలో సోమవారం రోజు నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్ స్థానిక గజ్వేల్ నియోజకవర్గం అధ్యక్షునిగా పాలే మహేందర్ కు సర్టిఫికెట్ అందజేసి పత్రికా ప్రకటన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,నియోజకవర్గస్థాయి అన్ని కమిటీలను సమన్వయం చేస్తు మానవ హక్కుల ప్రాధన్యత తెలియజేయాలని అన్నారు.ఈ సందర్భంగా పాలే మహేందర్ మాట్లాడుతూ,నాకు అవకాశం ఇచ్చిన జాతీయ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్ కి ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది. ఆర్గనైజేషన్ సూచనలను పాటిస్తూ మానవ హక్కుల కోసం కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రామ్ చందర్,లక్ష్మచారి,గౌస్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా కమిటీలు ఏర్పాటుకు రంగం సిద్ధం

**మన భూములను మనం కాపాడుకుందాం**

**అసైన్డ్ భూమి సమితి తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్**



**అక్షర విజేత మహేశ్వరం**

రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి తెలంగాణ అసైన్డ్ భూమికి సంబంధించి తెలంగాణ భూమి సమితి వైస్ ప్రెసిడెంట్ రంగారెడ్డి జిల్లా చిక్కిరి శ్రీకాంత్, మాట్లాడుతూ. నియోజకవర్గాలలో మరియు మండల స్థాయిలలో గ్రామ స్థాయిలలో తెలంగాణ భూమి సమితి కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లుగా తెలియజేయడం జరిగింది అలాగే ఎవరైనా సరే అసైన్ భూములలో బాధితులు ఉన్నట్లయితే ఈ యొక్క కమిటీలు వేస్తున్న సందర్భంగా ఇంట్రెస్ట్ ఉన్నవాళ్లు ఎవరైనా సరే ప్రతి ఒక్కరూ తెలంగాణ అసైన్డ్ భూమి సమితి నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడం జరుగుతుంది సెల్ నెంబర్ 9177877108.

## కొండలను పిండి చేస్తున్న అక్రమార్కులు

**పోలీసు, రెవెన్యూ శాఖ అధికారుల మధ్య సమన్వయ లోపం**

**అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గం**



మొరం అక్రమ తవ్వకాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. జుక్కల్ నియోజకవర్గ పరిధిలో మొరం మాఫియా రోజురోజుకూ కొత్తరూపం దాల్చుతోంది. అనుమతులు లేకుండా నే అడ్డగోలుగా మొరం అక్రమ తవ్వకాలు చేపడుతూ ప్రకృతి సంపదను కొల్లగొడుతున్నారు. బిచ్కుంద, జుక్కల్, మద్నూర్ మండలకేంద్రాలతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లోని పరిసర ప్రాంతాల్లో ఉన్న గుట్టలను తవ్వి బొందల గడ్డగా మార్చుతున్నారు. మొరం తవ్వకాల పేరుతో కొండలను సైతం పిండి చేస్తున్నారు. పోలీసు రెవెన్యూ శాఖ అధికారులు మధ్య సమన్వయం లేకపోవడంతో అక్రమార్కులు యధేచ్ఛగా కొనసాగిస్తున్నారు. భూముల చదును పేరిట నయా మొరం అక్రమ దందాకు తెరలేపారు. రెవెన్యూ, మైనింగ్ అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టకపోవడంతో రాత్రి పగలు తేడా లేకుండా అక్రమ దందా జోరుగా కొనసాగుతోంది. కాగా సోమవారం సాయంత్రం అక్రమంగా తరలిస్తున్న మొరం టిప్పర్ ను పోలీసులు పట్టుకొని కాసేపటికి అనుమతి ఉందని వదిలేశారు. కాగా స్థానికంగా ఉన్న కొందరు తహశీల్దార్ ను అడుగగా ఎలాంటి అనుమతులు లేవని తెలిపినట్లు సమాచారం. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని గ్రామ యువకులు సూచిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి అక్రమ మొరం దందాకు అడ్డుకట్టవేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన డిసిసి అధ్యక్షులు



**అక్షర విజేత, ఏర్గట్ల :**

మండల కేంద్రానికి చెందిన బద్దం లింగారెడ్డి తల్లి ఇటీవల మరణించడంతో కో-ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్, నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు రేండ్ల రమేష్, ఎండి మునీర్, ఆడం గంగా ప్రసాద్, రొక్కడ సంజీవ్, రవి, గజేందర్, అన్వర్, రాకేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రోజురోజుకు పెరుగుతున్న అయ్యప్ప దీక్షాపరులు...

**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:**

పెద్ద శంకరంపేట పరిసర ప్రాంతాంలో రోజురోజుకు అయ్యప్ప దీక్ష పరులు పెరుగుతూ ఈ ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది అయ్యప్ప దీక్షా సమయం రాగానే ఈ ప్రాంతంలో ముఖ్యంగా యువకులు అయ్యప్ప దీక్ష తీసుకుని మండలం పాటు ఎంతో భక్తి రౌతులతో పూజలు చేస్తూ సమాజానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ మెప్పును పొందుతూ న్నారు ఆకులను కార్తీక మాసం 13వ తేదీ నుండి పెద్ద శంకరంపేట పట్టణంలోని వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న అయ్యప్ప స్వామి ఉపాలయంలో నేటి వరకు దాదాపు 95 మంది యువకులు అయ్యప్ప మాలలు ధరించి పూజలు నిర్వహిస్తున్నారు సోమవారం 38 మంది స్వాములు రామచంద్రాచారి గురుస్వామి చేతులు మీదుగా అయ్యప్ప మాలలు ధరించి దీక్షను స్వీకరించారు ఈ సందర్భంగా గురు స్వామి రామచంద్ర చారి మాట్లాడుతూ అయ్యప్ప మాలలు ఏ ప్రాంతంలోనైనా వయసు ఎక్కువ ఉన్నవారు ధరిస్తూ ఉంటారని కానీ శంకరంపేట ప్రాంతంలో ముఖ్యంగా యువత మాల ధారణకు ముందుకు రావడం ఈ ప్రాంతం చేసుకున్న అదృష్టం అనే పేర్కొన్నారు నేడు యువత ఎన్నో చెడు అలవాట్లకు బానిసై వారి జీవితాలను పాడు చేసుకుంటున్నారని కానీ ఈ ప్రాంత యువకులు అయ్యప్ప శివ మాలలు వేసి ఆధ్యాత్మిక చింతనతో ఉంటూ



సమాజానికి ఇతోటికంగా తోడ్పడుతున్నారని అన్నారు సోమవారం మాల అంతరించిన స్వాములలో రాములు గురు స్వామి శ్రీహరి గురుస్వామి బసవరాజు గురుస్వామి తోపాటు అయ్యప్ప కన్ని కత్తి గంట పెరు స్వాములు ఉన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి



**-మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి**

**అక్షర విజేత, మోర్తాడ్ :**

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సర్వే అధికారులను అవమానించిన సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. బాల్కొండ నియోజకవర్గంలోని వేల్పూర్ గ్రామంలో మాజీ మంత్రి, వేముల ప్రశాంత్ రెడ్డి స్వగృహానికి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఇంటికి కులగన సర్వే అధికారులు వేళ్ళారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి, బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సర్వేను వ్యతిరేకిస్తూ మాట్లాడిన వీడియోను సర్వే చేయడానికి విచ్చేసిన అధికారులకు చూపించి, ఇప్పుడు ఎలా సీఎం రేవంత్ రెడ్డి సర్వే చేపడుతున్నారని ఆయన ప్రశ్నించారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన, గోప్యత హక్కుల విరుద్ధంగా ఆస్తులు, అంతస్తులు, వాహనాలు, తదితర స్థిర చర ఆస్తుల వివరాలు ఎలా సేకరిస్తారని బాల్కొండ ఎమ్మెల్యే అధికారులను ప్రశ్నించారు. నాకు వివరాలు ఇవ్వడానికి ఎలాంటి అభ్యంతరం లేదు, అని ఎమ్మెల్యే తెలియజేశారు. కాగ బిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో చేపట్టిన సర్వేను తప్పు అంటూ వివరాలు సేకరించడానికి అడ్డమైన సర్వే అధికారులను తన ఇంటికి పంపిస్తారా అంటూ రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలకు క్షమాపణ చెప్పిన తర్వాత వ్యక్తిగత వివరాలు సేకరించాలని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈసారైనా గడువులోపు సర్వే పూర్తీ చేయాలనే ఆతృతలో, తప్పులు దొర్లే ప్రమాదం ఉందని, పేద బడుగు బలహీనర్గాలతో పాటు, మైనారిటీలు, అగ్రవర్ణాల పేదలకు కూడా సర్వే ద్వారా ప్రజలకు సరైన న్యాయం దక్కేలా, వివరాలు నమోదు చేయాలని సర్వే అధికారులకు సూచించారు. సర్వే పేరిట టివి, ఫ్రిడ్జ్, స్కూటర్ లాంటి, సాధారణ అంశాలను పరిగణలోకి తీసుకుని సంక్షేమ పథకాలు ప్రజలకు ఎగ్గొట్టే ప్రయత్నం జరిగితే బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.

# ఏడాదిలోనే అన్ని వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం

**అక్షర విజేత మహేశ్వరం**



- **డిసెంబర్ 1 నుంచి 9 వరకు ప్రజాపాలన విజయోత్సవాలు**
- **ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు చేరుతున్నాయి కేఎల్ఆర్**

కార్మిక, కర్షక ప్రభుత్వం ఇదీకాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తూ... ఈనెల 29న దీక్షాదీవాస్ జరుపుతామని మాజీమంత్రి కేటీఆర్, అనటం హాస్యస్పదం అన్నారు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియమ్మకు బీఆర్ఎస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపాలని సూచించారు.నాటి కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం, అధినేత సోనియా గాంధీ,చొరువతోనే ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని లక్ష్మారెడ్డి, అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాబోతున్నందున్న రాష్ట్రమంతా డిసెంబర్ 1 నుంచి 9 వరకు ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహిస్తామని కిచ్చెన్ గారి లక్ష్మారెడ్డి, తెలిపారు. గత ఏ ప్రభుత్వం అమలు చేయలేని రూ.2లక్షల రుణాలు మాఫీ, ఆడపడుచులకు రూ.500 సిలెండర్, ఉచిత బస్సు ప్రయాణం, వరికి రూ.500 బోనస్, ఉచిత విద్యుత్ రాయితీ (200యూనిట్లు) లతోపాటు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టామని కెఎల్ఆర్ , తెలిపారు.ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు సన్నబియ్యంతో అన్నం పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి, సర్కార్ నిర్ణయం తీసుకోవటం సంతోషమన్నారు కిచ్చెన్న. అభివృద్ధి, సంక్షేమంతోపాటు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని కేఎల్ఆర్ తెలిపారు.డిసెంబర్ 9న కాంగ్రెస్ అగ్రనేతలతో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణను సచివాలయంలో చేసేందుకు సీఎం రేవంత్, ప్రభుత్వం కసరత్తు చేస్తోందన్నారు. వీధివీధినా ఏడాది ప్రజాపాలనను ఇంటింటికి తీసుకుపోవాలని కాంగ్రెస్ సైనికులను కేఎల్ఆర్ కోరారు.

## గ్రామ సభలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్



**అక్షరవిజేత,దేవరకొండ**

దేవరకొండ మండల పరిధిలోని మైనంపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంలో నిర్వహించిన గిరిజన సాధికారత కొరకై ధర్తీ ఆబ కార్యక్రమంలో భాగంగా గ్రామ సభ లో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అనంతరం ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించారు గిరిజనులకు సరైన మౌలిక సదుపాయాలు రహదారులు,నీళ్ల, ఆరోగ్యం,విద్య,టెలికం, విద్యుత్తు గృహ నిర్మాణం వంటి కనీస సౌకర్యాలు కల్పన కోసం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు ఈ పథకాన్ని మైనంపల్లి గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రాష్ట్ర ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి గిరిజన తండాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మైనంపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమి రాంసింగ్ నాయక్, సేత్య నాయక్,కొర్ర పాండు, ముచ్చర్ల అంజయ్య,వెంకటయ్య, సేవ్య,రమేష్, ఏటి డబల్ ఓ శ్రీనివాస్,సూపర్ వైజర్ డి వి నాయక్, ఎంపిడిఓ డానియల్,తహసీల్దార్ సంతోష్ కిరణ్ ఏవో రవి, ఐసీడీఎస్ సిపిడిఓ సూపర్ వైజర్ విజయ లక్ష్మీ,పంచాయతీ రాజ్ డిఈ లింగా రెడ్డి, ఏఈ శంకర్, పంచాయతి సెక్రటరీ లు సామ్రిన్,సరిత,స్వాతి,అయాలు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబా పాఠశాలను సందర్శించిన పీ.హెచ్.సీ మెడికల్ ఆఫీసర్

**అక్షర విజేత, ఏర్గట్ల :**



మండల కేంద్రంలోని ప్రభుత్వ కస్తూరిబా బాలికల గురుకుల పాఠశాలను మండల పీ.హెచ్.సీ వైద్యాధికారి రక్షిత పరిశీలించారు. పాఠశాలోని పరిసరాలను, వంట గదిని, హాస్టల్ రూమ్ లను, వాష్ రూమ్ లను, స్టోర్ రూంను పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత



పాటించాలని విద్యార్థులకు వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ సంధ్య, ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా విజయోత్సవాలా?

## - దమ్ముంటే ప్రజల మధ్య నిర్వహించాలి : మాజీ ఎమ్మెల్యే రసమయి



**అక్షర విజేత,మానకొండూర్:**

కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదికావస్తున్న ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదని ప్రజలను మోసం చేస్తూ విజయోత్సవాల పేరుతో ప్రభుత్వం సంభరాలు చేస్తుందని మీకు దమ్ముంటే విజయోత్సవాలు ప్రజల మధ్య నిర్వహించాలని ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా విజయోత్సవాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు ప్రజలు ఈ విజయోత్సవాలను సంవత్సరికంలా భావిస్తున్నారని డిసెంబర్ నుండి ఈ అసత్యపు ప్రచారాన్ని తాము కూడా గ్రామ గ్రామాన ప్రజల సమక్షంలోనే సంవత్సరికంలా నిర్వహిస్తామని తెలిపారు తెలంగాణా అనేక ఉద్యమాలలో కరీంనగర్ జిల్లాకు విజయాల చరిత్ర ఉందని తెలంగాణ సాధించాలన్న గొప్ప లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 2001లో మొదటి సింహ గర్జన కరీంనగర్ నుండే ప్రారంభించారని 2009లో యూపిఏ ప్రభుత్వం తెలంగాణ ప్రకటన ఇచ్చి వెనుకకు తీసుకున్న నేపథ్యంలో రాష్ట్ర సాధనకు ఇదే నా చివరి పోరాటం కావాలనే సంకల్పంతో కరీంనగర్ గడ్డ నుండే కేసిఆర్ మళ్ళీ దీక్ష చేపట్టారని గాంధీజీ సత్యాగ్రహ దీక్ష ఎంత బలమైనదో కరీంనగర్ నుండి కేసిఆర్ చేపట్టిన దీక్ష కూడా అంతే బలమైనదిగా తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని తెలంగాణ సాదించిన కేసిఆర్ కు కృతజ్ఞతా భావంతో ఈ నెల 29న అల్గునూర్ లో దీక్షా దివాస్ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ ఏర్పాటు చేస్తుందని ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ హాజరవుతారని కాబట్టి జిల్లాలోని బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని దీక్షా దివాస్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు పార్టీ మండలాద్యక్షుడు తాళ్ళపెల్లి శేఖర్ గౌడ్ సిరిసిల్ల మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్దం వేణు మాజీ సర్పంచ్ దేవ సతీష్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి శాతరాజు యాదగి బిఆర్ఎస్ సోషల్ మీడియా సదయ్యగౌడ్ నాయకులు పిట్టల మదు కనకం అనీల్ పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లాలో జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి పర్యటన





**అక్షర విజేత సిద్దిపేట**

సిద్దిపేట జిల్లా కోహేడ మండలంలోని శనిగరం గ్రామంలో గల వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించారు. ధాన్యం కొను గోలు ప్రక్రియలో ఎలాంటి అలసత్వం వహించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తేమ శాతం చూశారు తేమ శాతం రాగానే లారీలలో లోడ్ చేయించా లని సెంటర్ అధికారులకు తెలిపారు. లారీలలో సీరియల్ వారిగా లోడ్ చేస్తున్నా మని ఇప్పటివరకు సగానికిపైగా వరి కోనుగోలు పూర్తయిందని పది రోజులలో పూర్తి చేస్తామని సెంటర్ అధికారులు కలెక్టర్ కి తెలిపారు. అందరు అధికార సమన్వయంతో ధాన్యం కొలుగోలు వేగంగా పూర్తి చేసి 48 గంటల్లోగా రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏపీడి జయదేవార్య, ఏపీఎం తిరుపతి, తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.కోహెడ మండలంలోని శనిగరం గ్రామంలో గల వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ వారి బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థార్నులో సందర్శించారు. వసతి గృహంలో మరుగుదొడ్ల సౌకర్యం నీటి వసతి మరియు కొండ ప్రాంతం పక్కన ఉన్నందున వర్షం కురిస్తే నీరు వసతి గృహం ఆవరణలో పెద్ద మొత్తంలో చేరుతుందని విషయాన్ని బిసి వెల్ఫర్ అధికారి కలెక్టర్ దృష్టికి తెచ్చారు.ఆవరణ మొత్తం కలీయ తిరిగారు. వంటగది మరియు సరుకుల స్టోర్ గదిని పరిశీలించారు. ఇంజనీరింగ్ అధికారులు వచ్చి మీకు కావలసిన వాటిని పరిశీలించి ఎస్టిమేట్ వెసి ఇస్తే ప్రాధాన్యం ప్రకారం ఓక్కొక్కటిగా పరిష్కారిస్తామని హమి ఇచ్చారు. బెజ్జంకి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే సంభందించీన కంప్యూటరీకరణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయులో సందర్శించారు. ఈ కంప్యూటరీకరణ ప్రక్రియ ను ఎలాంటి తప్పులకు తావు లేకుండా అత్యంత జాగ్రత్తగా చేయ్యాలని సుచించారు. అలాగే ఏ ఒక్క అప్లికేషన్ మిస్ అవకుండా పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు. బెజ్జంకి మండల కేంద్రంలోని కస్తూరిభా గాంది బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. విద్యాలయం ఆవరణలో ప్రహరి గోడ కొంత కూలిందని అలాగే అవరణ మొత్తం చదును కోసం మట్టి కావాలని అలాగే భవనం పై అంతస్తు పూర్తి చేస్తే డార్మేటరి గది,గ్రంథాలయం, విద్యాలయం ఆవరణ డ్రైనేజీ వ్యవస్థ బాగలేదని ప్రిన్సిపాల్ కలెక్టర్ దృష్టి కి తెచ్చారు. మౌలిక వసతుల గుర్చి ఈడబ్లుఐడిసి ఎఈ వచ్చి మీకు కావాల్సిన ప్రతిది నోట్ చేసుకుని అన్నింటికి సంబంధించిన ఎస్టిమేషన్ సిద్దంచేసి పనులు అయ్యేలా చూస్తానని హమి ఇచ్చారు. 10వ తరగతి విద్యార్థులతో కాసేపు ఇంగ్లిష్ పాఠాలు బోధించారు. ప్రాధాన్యం ప్రకారం మీకు కావాల్సిన ప్రతి సౌకర్యం ఓక్కోక్కటిగా అన్ని వచ్చేలా చుస్తానని కాని ఉత్తీర్ణత శాతం మరియు 10/10జిపి వచ్చిన బాలికల శాతం 100ఉండేలా పనిచేయ్యాలని ఉపాధ్యాయులకు తెలిపారు. పాఠశాల విద్య చాలా ముఖ్యమైనది. ప్రతి ఓక్కరు ఎదో ఒకరకంగా విషయాన్ని క్షుణ్ణంగా అర్థం చేసుకుంటారు. మీరు ఎంచుకున్న లక్ష్యాన్ని నెరవేర్చడం కోసం నిరంతరం శ్రమిస్తు చదువుకోవాలని అందరికి ఆల్ ద బెస్ట్ తెలిపారు. హుస్నాబాద్ పట్టణ పరిధిలోని గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల మరియు ప్రతిభ కళశాలను క్షేత్ర స్థాయిలో సందర్శించారు.ఈ విద్యాలయం కి ఆర్ఓ ప్లాంట్, చేతి పంపు, సంపు నిర్మాణం కావా లని డిసిఓ రాజు కలెక్టర్ కి తెలిపారు. ఈడబ్లుఐడిసి ఎఈ వచ్చి మీకు కావాల్సిన ప్రతిది నోట్ చేసుకుని అన్నింటికి సంబం ధించిన ఎస్టిమేషన్ సిద్దంచేసి పనులు అయ్యేలా చేస్తానని హమి ఇచ్చారు.ఇంటర్ 2 సంవత్సరం ఎంపిసి తరగతి గదిలో విద్యార్థులతొ మాట్లాడారు. సబ్జెక్ట్ లో డౌట్స్ అడగాలి. రోజు డౌట్ క్లియరెన్స్ సెషన్ ఉండాలని టిచర్లకు సూచించారు. ప్రతి విద్యార్థి ఆలోచన విధానం కూడా వేరువేరు గా ఉంటుంది. ఇంటర్నెట్ లో సర్చ్ చెస్తే చాలా మంది శాస్రవెత్తల పెర్లు వస్తాయు. వారి జీవిత చరిత్రలను గుర్చి వారు శాస్ర వెత్తలుగా ఎదిగిన విషయాలను గుర్చి తెలు సుకోవాలి. మీరు వేదైన కొత్తగా ఆలోచిం చాలి. ఎదైన కొత్తది కనుకునేటట్లు సబ్జెక్ట్ క్లీయర్ గా విషయాన్ని ఓకటికి రెండు సార్లు చదివితే విషయ అవగాహన పెంచుకోవా లని సూచించారు.ఇంటర్ లో 100 రిజల్ట్స్ సాధించాలి. సమయాన్ని వృదా చేయవద్దని, రోజు పెపర్ రిడింగ్ చెయ్యాలి జివితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే ఆల్ ద బెస్ట్ తెలిపారు. ఆహరంలో నాణ్యత, మెను ప్రకారం, గుడ్లు నాన్ వెజ్ కూరలు పిల్లలకు అందిస్తున్నందుకు అభినందించారు.

## విద్యార్థులకు విలువలతో కూడిన విద్యా,నాణ్యమైన భోజనం అందించాలి

**అక్షరవిజేత మామడ:**



నిర్మల్ జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు జిల్లా పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్ ఆహార భద్రత తనిఖీలో భాగంగా న్యూ సాంగ్వి కస్తూరిబా పాఠశాల మరియు మండల కేంద్రం లోని మిని గురుకుల పాఠశాలలనుతనిఖీ చేయడంజరిగింది. ఆయనపాఠశాలలోనివంటగది,వంట సామనుగది,పిల్లలభోజనశాల ,టాయిలెట్లు, క్లాస్ రూములను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి ఆహార నాణ్యతా విషయం లో సంతృప్తి వ్యక్తం చేశారు..ఈ సందర్భం గా ఆయన విద్యార్థులతో,ఉపాధ్యాయులతో సుమారు గంటన్నర సేపు ముచ్చటించి తగిన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారి జ్యోతి విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు,

## ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం!!

**అక్షర విజేత, శకంపేట.**

శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో సోమేశ్వరాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం కనుల పండుగగా జరిగింది. ధ్వజస్తంభం దాత ఇంద్రేశం వాస్తవ్యులు పట్లోళ్ల బలరాం కు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఆలయ పండితులు రాజశేఖర్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. వచ్చిన భక్తులకు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్, కొడకంచి శ్రీనివాస్ గౌడ్, రమణ గౌడ్, పత్రల శ్రీనివాస్ గౌడ్, రాజిపేట వెంకటేశ్వర్, మరియు గూడూరు గ్రామస్తులు తదితరులు ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీ సర్వసభ్య సమావేశం

**అక్షర విజేత, బాల్కొండ :**



బాల్కొండ మండల కేంద్రంలోని బి ఫంక్షన్ హాల్ లో ఆర్మూర్ డివిజన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ గున్నాల వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన రెడ్ క్రాస్ సొసైటీ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. గత మూడు సంవత్సరాల నుండి జరిగిన వివిధ సేవ కార్యక్రమాల గురించి రక్తదాన శిబిరాల గురించి తెలియజేసారు. ఇక ముందు కూడా రెడ్ క్రాస్ ద్వారా అన్ని మండలాల్లో సేవ, రక్తదాన శిబిరాలు విరివిగా చేపట్టాల్సిందిగా జిల్లా చైర్మన్ కోరారు. అదే విధంగా ఇప్పటివరకు చేర్పించిన మెంబర్షిప్ గురించి జిల్లా ట్రెజరర్ కరిపే రవీందర్ తెలిజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ అరుణ్ బాబు, ఆర్మూర్ డివిజన్ రెడ్ క్రాస్ సొసైటీ మండల అధ్యక్షలు, ఉపాధ్యక్షులు, డివిజన్ కమిటి సభ్యులు, జిల్లా మేనేజింగ్ కమిటీ, మండల చైర్మన్లు, వైస్ చైర్మన్లు హాజరయ్యారు.

## తనిఖీ చేసిన ఎంఈఓ శ్రీనివాస్

**అక్షర విజేత, మెండోరా :**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని పోచంపాడ్ బాలికల, బాలుర రెసిడెన్షి యల్ పాఠశాలలు మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. విద్యార్థుల రిజిస్టర్, బియ్యం స్టాక్ రిజిస్టర్లను, భోజన మెనూ నాణ్యతను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ హాస్టల్లో మౌలిక సదుపాయాలైన మరుగుదొడ్ల సౌకర్యం, నీటి సదుపాయం పరిశుభ్రతను పాటించడం వంటి విషయాలను విద్యార్థులతో చర్చించి వారి అభిప్రాయాలలో అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య సమస్యలు ఉంటే వైద్య ఆరోగ్య సిబ్బంది సహకరించే విధానాన్ని కూడా తెలుసుకున్నారు. బాలికల భద్రత కోసం ప్రతిరోజు హాస్టల్లో ఇద్దరు రాత్రి సమయంలో ఉండాలని హాస్టల్ సిబ్బందికి సూచించారు. ఆయన వెంట పాఠశాలల ప్రిన్సిపాల్, వార్డెన్ లు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కుద్వాన్ పూర్ ఊర్దూ పాఠశాల విద్యార్థులకు స్వెటర్స్ పంపిణి



**అక్షర విజేత, నందిపేట్ :**

నందిపేట్ మండలం కుద్వాన్ పూర్ గ్రామంలోని ఉర్దూ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు స్వేటర్స్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్వర్, నందిపేట్, డొంకేశ్వర్ మండలాల ముస్లిం కమీటీ అధ్యక్షులు ఎండి జావీద్, కుద్వన్ పూర్ ముస్లిం ఇంతేజామీ కమీట్ ప్రెసిడెంట్ మన్సూర్ అహ్మద్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నిప్పంటుకొని పూరి గుడిసె దగ్ధం

**అక్షర విజేత, నందిపేట్ :**



డొంకేశ్వర్ మండల్ సిరిపూర్ గ్రామంలో మామిడ గంగాధర్ సాయమ్మ గత కొన్ని రోజులుగా పూరిగుడిసెలో నివాసం ఉంటున్నారు. ఆదివార సాయంత్రం అకస్మాత్తుగా గుడిసెకు నిప్పంటుకుంది. అది గమనించిన గ్రామస్తులు మంటలు ఆర్పేశారు. మంటల్లో వంట సామాగ్రి, బియ్యం, గోధుమలు, దుస్తులు పూర్తిగా దగ్ధమైనట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పట్టుకున్న మోర్తాడ్ ఎస్సై

**అక్షర విజేత, మోర్తాడ్ :**



బాల్కొండ నియోజకవర్గం ఆదివారం రాత్రి సమయంలో అక్రమంగా తరలిస్తున్న మూడు భారీ వాహనాలను మోర్తాడ్ మండల ఎస్సై బి.విక్రం, పోలీస్ సిబ్బందితో కలిసి పట్టుకోని మైన్స్ అండ్ మినరల్ డిపార్ట్మెంట్ నిజామాబాద్ కు అప్పగించారు. మోర్తాడ్ మండలంలో ఇటీవల అక్రమంగా ఇసుక కోనసాగుతున్న నేపథ్యంలో, అక్రమార్కులు ఇసుకను ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా తరలిస్తూ, నిలువలు చేస్తూ, అర్ధరాత్రి సమయంలో భారీ వాహనాలలో అక్రమ ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ విషయం గ్రహించిన మోర్తాడ్ మండల ఎస్సై, అక్రమంగా తరలిస్తున్న మూడు భారీ వాహనాలను పట్టుకోవడం పట్ల, స్థానిక ప్రజలు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మోర్తాడ్ మండల ఎస్సైని ఆదర్శంగా తీసుకొని, ఇతర మండలాల్లో కూడ అక్రమ ఇసుక ట్రాక్టర్లను, ట్రిప్పలను, భారీ వాహనాలలో తరలిస్తున్నారని, ఇతర మండల ఎస్సైలు సైతం, అక్రమంగా తరలిస్తున్న ఇసుక వాహనాలను పట్టుకొని సీజ్ చేయాలని బాల్కొండ నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

## ఆదివాసీ నాయకపోడు సేవా సంఘం ఆధ్వర్యంలో భీమన్న ఉత్సవాలు



**అక్షర విజేత, బాల్కొండ :**

ముప్కాల్ ఆదివాసు నాయకపోడ్ సేవ సంఘం ఆధ్వర్యంలో భీమన్న ఉత్సవాలు రెండవ రోజైన సోమవారం ఘనంగా నిర్వహించారు. బీమన్న గదాల ఊరేగింపు చేపట్టారు. మంగళవారం రోజు ఉదయం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. సంఘానికి సంబంధించిన కొందరు యువకులు గల్ఫ్ లో ఉన్నప్పటికీ వారి తోడ్పాటును సైతం ఉత్సవాలకు సహకారాన్ని అందించినట్లు సంఘ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు కంచు శ్రవణ్ కుమార్, కంచు గంగాధర్, ఎర్రోళ్ల విజయ్, కంచు ముత్యం, కంచు సతీష్, కార్తిక్, జువ్వన్న, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ ఆటల పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులు

**అక్షర విజేత, నందిపేట్ :**



జిల్లా కేంద్రంలోని నాగారంలోని రాజారామ్ స్టేడియంలో అథ్లెటిక్స్ ఆటల పోటీలో విజయం సాధించి గోల్డ్ సిల్వర్ మెడల్ సాధించిన నందిపేట్ మండల కేంద్రంలో నియోలిటిల్ ఫ్లవర్ హై స్కూల్ విద్యార్థులు జీ.చరణ్ తేజ్, ఏం.లక్ష్మణరెడ్డి, బి.హర్షిత, సిహెచ్ హర్షిని, సుదన్ లను పాఠశాల కరస్పాండెంట్ అరుణ్ అందించారు. అలాగే మంచిర్యాలలో జరిగే రాష్ట్రస్థాయి ఆటల పోటీలకు ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. ఇలాంటి విజయాలు ఎన్నో సాధించలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రవికిరణ్, వ్యాయామ ఉపాధ్యాయులు వికాస్, నవీన్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## న్యాయవాదిపై దాడిని ఖండిస్తూ విధులు బహిష్కరించిన న్యాయవాదులు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

నిజామాబాద్ జిల్లా న్యాయస్థానంలో గత కొంతకాలంగా విధులు నిర్వహిస్తున్న సీనియర్ న్యాయవాది మహమ్మద్ ఖాసింపై రౌడీ మూకలు డాడీ చేయడానికి ఖండిస్తూ జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం విధులు బహిష్కరించారు. న్యాయవాది ఖాసీంపై దాడి చేయడానికి ప్రయత్నించడమే కాకుండా,తన కార్యాలయం పై కూడా దాడీకి ప్రయత్నించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు న్యాయవాదులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల పక్షాన నిలబడుతూ అందరికీ న్యాయం జరిగే విధంగాతమ విధుల్లో భాగంగాన్యాయం కోసం ప్రయత్నించే న్యాయవాదులపై దాడులకు పాల్పడడం హేయమైన చర్య అన్నారు. దాడికి దిగబడ్డ ముగ్గురు వ్యక్తులపై ఆదివారం రాత్రి 2 పోలీస్ స్టేషన్ పరిధిలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అలాగే ఇలాంటి ఘటనలు పునారావృతం కాకుండా పోలీస్ లు పటిష్ట మైన బందోబస్తు చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.న్యాయవాది మహమ్మద్ ఖాసింపై దాడికి నిరసనగా సోమవారం న్యాయవాదులు జిల్లా కేంద్రంలోవిధులు బహిష్కరించి పూలాం గ్ మీదుగా జిల్లా కోర్టు కాంప్లెక్స్ వరకు బైకులతో ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు.

## ఏడాదిన్నర పాపతో కలిసి చెరువులో దూకి తండ్రి ఆత్మహత్య

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :



ఏడాదిన్నర పాపతో కలిసి తండ్రి చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సోమవారం జరిగింది. నిజామాబాద్ నగరంలోని గాజుల్ పేట్‌కి చెందిన రఘుపతి క్రాంతికుమార్(35) తన కూతురితో కలిసి న్యాల్ కల్ లోని (మాసాని) న్యాల్ కల్ చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రఘుపతి క్రాంతి కుమార్‌కు భార్య, ఇద్దరు కూతుళ్లు. ఏడాదిన్నర వయస్సున్న పెద్ద కూతురికి చిన్ననాటి నుంచి బ్రెయిన్ ఎదుగుదల లేకపో వడంతో ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ ఫలితం లేకపోయింది.ఈ క్రమంలోనే తాను జీవితంలో ఏదీ సాధించకపోతున్నానని జీవితంపై విరక్తి చెందిన క్రాంతి కుమార్ సోమవారం తెల్లవారుజామున 4గంటల సమయంలో పాపతో కలిసి న్యాల్ కల్ చెరువు వద్దకు వెళ్లి అందులో దూకాడు. 'జీవితంలో ఏదీ సాధించలేకపోతున్నా.. నాకు చావే శర ణ్యం.. నన్ను క్షమించు' అంటూ భార్యను ఉద్దేశించి సుసైడ్ నోట్ రాసి భర్త ఆత్మహత్య చేసుకున్నాడు. తన మరణం తరువాత రెండో పెళ్లి చేసుకోవాలని భార్యను ఉద్దేశించి సుసైడ్ నోట్ రాశాడు. ధర్మారం గురుకులంలో డాటా ఎంట్రీ ఆపరేటర్ గా పని చేసిన క్రాంతికుమార్ తెలంగాణ జాగృతిలో చురుగ్గా పని చేశారు. ఆత్మహత్యకు ముందు క్రాంతి కుమార్ తన భార్యకు లేఖ రాశాడు. పోలీసులు గజ ఈతగాళ్ళతో మృతదేహాలను బయటకు తీశారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మ%-%తదేహాలను పోస్టుమార్టంకు తరలించారు.

## ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్ ఫీజుల దోపిడీపై ఉద్యమం



అక్షర విజేత, నిజామాబాద్ సిటి

రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్ దోపిడి తారాస్థాయికి చేరిందని, ఈ దోపిడీని ప్రభుత్వం అరికట్టాలని ప్రోగ్రెసివ్ యూత్ లీగ్ (పివైఎల్) జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అనీష్, నవీన్ కుమార్, ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.గోదావరి, కే.సంధ్యారాణి డిమాండ్ చేసారు. జిల్లా కేంద్రంలోని కోటగల్లి ఎన్ఆర్ భవన్ లో ప్రచార పోస్టర్స్ ను జిల్లా కమిటీల ఆధ్వర్యంలో అవిష్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్స్ లో మెరుగైన వైద్యం అందక పోవడంతో ప్రజలు తప్పని పరిస్థితిలో ప్రైవేట్ హాస్పిటల్స్ ను ఆశ్రయిస్తున్నారని అన్నారు. దీనిని ఆసరాగా చేసుకున్న హాస్పిటల్స్ ఇష్టారాజ్యంగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. టెస్టుల పేరుతో, మందుల పేరుతో లక్షల రూపాయల బిల్లులు వేస్తున్నారని, అలాగే హెల్త్ ఇన్స్యూరెన్స్ లో అవకతవకలు జరుగుతున్నాయని దీనిపై ప్రభుత్వం విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని అన్నారు. డయాగ్నొస్టిక్ సెంటర్లపై ప్రభుత్వ నియంత్రణ ఉండాలని కోరారు. ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలోపేతం చేయాలని కోరారు. ఈ దోపిడీని అరికట్టేందుకు పివైఎల్, పిఓడబ్ల్యు రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా ఉద్యమం నిర్వహించనున్నట్లు, నవంబర్ 30 వరకు హాస్పిటల్లో సర్వేలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షులు సత్యక్క సహాయ కార్యదర్శి రమా, పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు సాయిబాబా, జిల్లా నాయకులు దండు మహేష్, రాజేశ్వర్, రాజు మహిళా నాయకులు నర్సక్క, పద్మ, పుష్పలత, అమూల్య, లలిత తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 7 నుంచి సీనియర్ ఇంటర్ డిస్టిక్ కబడ్డీ చాంపియన్ షిప్

అక్షర విజేత, బాల్కొండ నియోజకవర్గం :

71వ సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ కబడ్డీ ఉమెన్స్ ఛాంపియన్ షిప్-2024 డిసెంబర్ 7 నుండి 10వ తేదీ వరకు హైదరాబాద్ లో జరిగే పోటీలకు నిజామాబాద్ జిల్లా ఉమెన్స్ (బాలికల) కబడ్డీ జట్టును ఈ నెల 28 గురువారం రోజు సెలెక్షన్స్ నిర్వహించబడుతుందని జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గంగాధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలలో పాల్గొనదలుచు క్రీడాకారులు ముప్కాల్ మండల కేంద్రంలోని 'భూదేవి ఇండోర్ స్టేడియం' లో రిపోర్ట్ చేయాలని సూచించారు. పాల్గొనే క్రీడాకారులు తమ ఆధార్ కార్డు తప్పనిసరిగా అందజేయాలని, బరువు 75 కిలోల లోపు ఉండాలన్నారు. ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ సౌజన్యంతో ఈ క్రీడలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జిల్లా కబడ్డీ సంఘం అధ్యక్షుడు అంద్యాల లింగయ్య అధ్యక్షతన కొనసాగుతుందని పేర్కొన్నారు. క్రీడాకారులకు ఉచిత భోజన వసతి కల్పించడం జరుగుతుందన్నారు.

## నిజామాబాద్‌లో హ్యుమానిటీ చైన్ ఫౌండేషన్ వింటర్ రిలీఫ్ ప్రోగ్రాం





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి:

హ్యూమానిటీ చైన్ ఫౌండేషన్ నిజామాబాద్ మరో కార్యక్రమం చేపట్టింది. శీతాకాలం నేపథ్యంలో వీధుల్లో నివసించే నిరాశ్రయులు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స కోసం వచ్చే పేద రోగులు, నిర్మల భవనంలో ఉన్న అవసరమైన వారికి గరం పంచెలు, బట్టలను పంపిణీ చేసింది. ఈ సహాయక చర్య ముఖ్యంగా ఆపదలో ఉన్న వారిని సాయం చేయడమే కాకుండా వారి జీవితాల్లో కొంచెం సుఖం, ఆత్మవిశ్వాసం కలిగించడం లక్ష్యంగా ఉంచుకుంది. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ ఈ సేవా కార్యక్రమం మన బాధ్యత మాత్రమే కాదు, దేవుని అనుగ్రహం పొందేందుకు ఒక దారి. సమాజంలోని బలహీన వర్గాల కోసం మనం చేయగలిగిన చిన్న సహాయం కూడా వారి జీవితాల్లో తక్కువైనది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నాయకత్వం, సభ్యులు చాలా చురుకుగా పాల్గొన్నారు. ముఖ్యంగా దానిష్ పఠాన్, మాజ్ జబ్రీ, మొహమ్మద్ సమీర్, జావీద్, షారుక్ ఖాన్, అనాస్, నాజిం సహా మరెందరో సభ్యులు పాల్గొన్నారు. సయ్యద్ అంసార్ అలీ సైతం పాల్గొన్నారు. సహాయం పొందిన నిరాశ్రయుల ముఖాల్లో ఆనందం, ధన్యవాదాలు స్పష్టంగా కనిపించాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము కేవలం గరం పంచెలు లేదా బట్టలు పంపిణీ చేయడం కాదు, ప్రేమ, మద్దతు అనే సందేశం కూడా పంపిస్తున్నామన్నారు. ప్రజలు ఒంటరిగా లేరని వారికి తెలియజేయడం మన కర్తవ్యమని అన్నారు. చలిలో వణికుతున్న చిన్నారులు, వృద్ధులు, రోగుల ముఖాల్లో సంతృప్తి కనిపించడంతో ఫౌండేషన్ సభ్యుల హృదయాలు ఆనందంతో నిండిపోయాయి. హ్యూమానిటీ చైన్ ఫౌండేషన్ భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగించి అవసరమైన వారికి సాయం చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు.



## సృష్టిలో మహిళకు గొప్ప స్థానం ఉంది




### జిల్లా సివిల్ జడ్జ్ పద్మావతి

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

సృష్టిలో మహిళకు ఓ గొప్ప స్థానం ఉందని, ఎక్కడైతే మహిళలు గౌరవించబడతారో అక్కడ దేవతలను పూజించినట్టేనని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ న్యాయమూర్తి పద్మావతి, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ బస్వారెడ్డి పేర్కొన్నారు. కుటుంబంలోని మహిళల మధ్య సఖ్యత సమన్వయం ఉన్నప్పుడు ఎలాంటి సమస్యలు తలెత్తలేవని వారు తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు ఆవరణలో గల జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యాలయంలో సోమవారం అంతర్జాతీయ మహిళ హింస వ్యతిరేక దినోత్సవ కార్యక్రమాన్ని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రికన్స్ట్రక్షన్ నిర్వహించ బడుతున్న సఖి వన్ స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ న్యాయమూర్తి పద్మావతి,ట్రైనీ కలెక్టర్ సాకేత్ కుమార్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ బస్వా రెడ్డి,జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు సూదం లక్ష్మి హాజరయ్యారు.? ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సృష్టిలో మహిళకు ఓ గొప్ప స్థానం ఉందని మహిళను గౌరవించుకోవడం జరుగుతుందన్నారు.. ఎక్కడైతే స్త్రీ గౌరవింపబడుతుందో అక్కడ దేవతను పూజించినట్టు వారు చెప్పారు.. కానీ ప్రస్తుత తరుణంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నప్పటికీ ఇంకా మహిళలపై దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడైతే కుటుంబంలో అమ్మాయి అబ్బాయి అని తేడా చూపిస్తూ పెంచడం వలన కూడా ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయని వారు చెప్పారు.. ఎప్పుడైతే తల్లిదండ్రులు ఆడవారి పట్ల గౌరవంగా ఉండడం గౌరవంగా నడుచుకోవడం మంచి నడవడిక పద్ధతులు నేర్పినట్లయితే అదే నడవడికతో పిల్లలు సమాజంలో ఉంటారని తెలిపారు.. అదేవిధంగా కుటుంబంలో కుటుంబ పెద్దలను పిల్లలు గౌరవిస్తే అది చూసి ముందు తరాల పిల్లలు కూడా గౌరవించడం నేర్చుకుంటారని తెలిపారు. ముఖ్యంగా ఎప్పుడైతే మహిళలు గౌరవింపబడతారో అప్పుడు సమాజంలోని మహిళలను కూడా గౌరవంగా చూడడం జరుగుతుందని వారు చెప్పారు.. మహిళల సంరక్షణార్థం ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన ఇంట్లో పెద్దలు మంచి చెడు చెప్పకపోతే ఇలాంటి నైతిక విలువలు కోల్పోయి మహిళలపై దాడులకు పాల్పడుతా రని తెలిపారు..సుమారు కొన్ని వేల కేసులు గృహహింస కేసులు,వరకట్న వేధింపుల కేసులు నమోదు కావడం బాధాకరంగా ఉందని న్యాయమూర్తి పద్మావతి ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ని కేసులు నమోదు కావడానికి కారణం కూడా ఇంట్లో పెద్దలు చిన్నపాటి సమస్యలు సైతం చూసి చూడనట్లు వ్యవహరించడం కలుపుకొని పోవడంతో కేసుల వరకు వెళ్ళవని వారు చెప్పారు.. అనవసరంగా కేసుల బారిన వెళ్లి ప్రశాంతమైన జీవితాన్ని పాడు చేసుకోవద్దని సూచించారు.. ఒక కుటుంబం నిలవాలంటే ఇంటి పెద్దల బాధ్యత ముఖ్యంగా ఉంటుందని మరోసారి గుర్తు చేశారు.. ఈ సందర్భంగా చిన్నారులు మహిళలు ప్రదర్శించిన నాటక ప్రదర్శనలు అబ్బురపరిచాయి.. పలువురు మహిళలను అలాగే నాటక ప్రదర్శన చేసిన చిన్నారులను మరియు వివిధ రంగాల్లో సేవలు అందించే మహిళ లను ఘనంగా సన్మానించారు..వీరిలో వైద్య రంగం డా.. రోహిణి,న్యాయవాది వసంత కుమారి,టీచింగ్ విమల సామజ సేవా రంగం లో లక్ష్మి దేవి,స్పోర్ట్స్ రంగంలో శ్రీవాణి,పరిశ్రమిక రంగంలో లత లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్ సిద్దయ్య,ప్రిన్సిపాల్ జ్యోతి,సఖి అడ్మినిస్ట్రేషన్ భానుప్రియ,కౌన్సిలర్లు సఖి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ప్రజావాణికి 95 ఫిర్యాదులు



అక్షర విజేత, నిజామాబాద్ సిటి :

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 95 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేడు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాతీయ రాజ్యాంగ దినోత్సవం

అక్షర విజేత, నిజామాబాద్ సిటి :

కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ ఆఫీస్ నిజామాబాద్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన నిర్వహించనున్నట్లు సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ అఫీసర్ బి.ధర్మ నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి. ధర్మ నాయక్ మాట్లాడుతూ జాతీయ రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని సీబీసీ నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస, పాటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిథులు చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు, తదితరులు హాజరవుతారు అన్నారు.

## తొలి ఏడాది కాంగ్రెస్ ప్రజా పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతృప్తి

### -వర్ధన్నపేట మండల యువజన కాంగ్రెస్ నాయకులు కుల్ల యాకాంతం

### వర్ధన్నపేట శాసనసభ్యులు నాగరాజు ఆదేశాల మేరకు

అక్షర విజేత వర్ధన్నపేట



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో సాగుతున్న ప్రజాపాలన పట్ల అన్ని వర్గాల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని వర్ధన్నపేట మండల యువజన కాంగ్రెస్ నాయకులు కుల్ల యాకాంతం అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికి సంక్షేమ ఫలాలు అందుతాయాన్న నమ్మకాన్ని పేద, మధ్యతరగతి ప్రజల్లో భరోసా కల్పించిందన్నారు. ఏడాది ప్రజా పాలనలో రెండు లక్షల రైతుల రుణమాఫీ, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, మహిళలపై ఆర్థికంగా వంట గ్యాస్ సిలిండర్ ధర భారం అవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం 500 రూపాయలను అందిస్తుందని వారు చెప్పారు. పేద మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ వైద్య చికిత్సను ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పది లక్షల రూపాయల ఇన్సూరెన్స్ ను, మరియు రైతులకు సన్న వడ్లకు 500 రూపాయలను బోనస్ గా అందజేస్తున్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ నియామకాలు చేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ తొలి ఏడాదిలో ప్రజా ప్రభుత్వం పాలన ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుందని కుల్ల యాకాంతం అన్నారు. డిసెంబర్ 9వ తేదీన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రారంభించడం ఉద్యమ ఆకాంక్షలను గౌరవించేందుకు రేవంత్ సర్కార్ తీసుకున్న నిర్ణయాన్ని ఉద్యమకారులు, మేధావులు స్వాగతిస్తున్నారు. డిసెంబర్ 1 వ తేదీ నుంచి 9 వ తేదీ వరకు రాష్ట్రమంతటా పండుగ వాతావరణం లో జరిగే ప్రజా పాలన విజయోత్సవ సంబరాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ మండల నాయకులు కుల్ల యాకాంతం పిలుపునిచ్చారు.